# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 24, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు





# మేడారం జాతర... మహాద్భుతం

- ముక్కోటి భక్తులకు వరాలిచ్చిన వనదేవతలు
- తనివి తీరా మొక్కులు చెల్లించుకున్న కోట్లాదిమంది భక్తులు
- భక్తుల పుణ్యస్నానాలతో పులకరించిన జంపన్నవాగు
- గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క, సారలమ్మ గోవిందరాజు, పగిడిద్దరాజు వన దేవతలను దర్శించుకున్న కోటి మందికి పైగా భక్తులు తల్లి ఆగమనం కోసం రెండున్నర కిలోమీటర్ల మేర ప్రత్యేక ముగ్గులతో ఆహ్వానం సమ్మక్క పాదాలు తాకిన పుణ్యజలాలు
- విశ్రాంతి దశలో మేడారం కన్నెపెల్లి పూజారులు
- మొక్కులిచ్చి గమ్యస్థానాలకు భక్తులు తిరుగు ప్రయాణం
- నేడే వన దేవతలు వన ప్రవేశం

సమ్మక్క సన్నిధిలో ప్రముఖులు

వన దేవతల సన్నిధిలో ముఖ్యమంత్రి

మొక్కులు చెల్లించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న గవర్నర్, కేంద్ర మంత్రి

ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రముఖుల రాక

ఆహ్వానం పలికిన మంత్రులు సీతక్క, సుధీర్‌బాబు, సురేఖ

సీఎం వెంట మంత్రి పొంగులేటి

బంగారం మొక్కు సమర్పించుకున్న గవర్నర్, ముఖ్యమంత్రి

**మేడారం, ప్రభాతవార్త :** తెలంగాణ కుంభమేళాగా పేరు గాంచిన మేడారం జాతర మహాద్భుతంగా సాగుతోంది. గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులను ముక్కోటి భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. తల్లి ఆగ మనం కోసం రెండున్నర కిలో మీటర్ల మేర ప్రత్యేక ముగ్గులతో ఆహ్వానం పలికారు.

అర్జున్ ముండా, మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ప్రముఖులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వెళ్ళొస్తాం అమ్మ .. దీవించవమ్మ అని లక్షలాది మంది భక్తులు దేవతలకు మొక్కులు సమర్పించారు. ఈ నెల 21 నుండి ప్రారంభమైన మహాజాతరకు తల్లుల రాక కోసం..

బెల్లం పాకం పోసి పొర్లు దండాలతో స్వాగతం పలికిన భక్తులు

## దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2లో...



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో అన్‌లైన్ ద్వారా నమోదు అయిన ఓటరు దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు ఆదేశించారు.



2లో...

## ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదు

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.




# మేడారం జాతర.. మహాద్భుతం

మొదటి పేజీ తరువాయి..

గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులను ముక్కోటి భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తల్లి ఆగమనం కోసం రెండున్నర కిలోమీటర్ల మేర ప్రత్యేక ముగ్గులతో ఆహ్వానం పలికారు. శుక్రవారం వన దేవతలను సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి అర్జున్ ముండా, మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ప్రముఖులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**వెళ్ళొస్తాం అమ్మ..** దీవించవమ్మ అని లక్షలాది మంది భక్తులు దేవతలకు మొక్కులు సమర్పించారు. ఈ నెల 21 నుండి ప్రారంభమైన మహాజాతరకు తల్లుల రాక కోసం భక్తులు ఎదురుచూశారు. బుధ, గురు రోజుల్లో దేవతలు గమ్యస్థానాల నుండి గద్దెలకు చేరుకున్నారు. మేడారంలో సమ్మక్క పూజారులు, కన్నెపెల్లిలో సారలమ్మ పూజారులు కొలువు దీరిన ప్రదేశాల నుండి డోలు వాయిద్యాలతో ప్రత్యేక పూజలు చేసి గద్దెలపై ప్రతిష్ట చేశారు. ఈ క్రమంలో కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలకు వరాలిచ్చి దీవెనలు అందించారు. ఎంతో ఆతృతగా ఎదురుచూసిన దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకున్నారు. బస్సుల్లో తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు ఆర్టీసీ బస్టాండ్‌లో దిగి కాలినడకన జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి గద్దెలపై మొక్కుల రూపంలో అనుకున్నది సమర్పించారు. బంగారు ఆభరణాలు, నగలు పొరుగు దేశాలకు చెందిన కరెన్సీ నోట్లను వర్యాటకులు హుండీలలో వేశారు.

**జంపన్నవాగులో లక్షలాది మంది భక్తులు స్నానాలు..** జంపన్నవాగులో లక్షలాది మంది భక్తులు స్నానాలు చేశారు. భక్తులు స్నానాలు చేసేందుకు లక్నవరం నీటిని రెండు రోజులకు ముందు గాను జంపన్నవాగులోకి వదిలారు. మంత్రులు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్, తాడ్వాయి తహసీల్దార్ తోట రవీందర్ నీటిని విడుదల చేశారు. ఇదిలా ఉండగా నీటి పారుదల శాఖ అధికారులు భక్తులు స్నానాల కోసం దారి పొడుగునా రెండు వైపులా నల్లాలను ఏర్పాటు చేశారు. నల్లాల కింద భక్తులు పుణ్యస్నానాలు చేసి పులకరించిపోయారు. హైమాస్ లైట్ల వెలుతురులో భక్తులు స్నానాలు చేస్తుండగా ఆకాశంలో నక్షత్రాలు మిలమిల మెరిసిన చందంగా వెలుతురు వెదజిమ్మింది. దేవతల లోకంలో దేవతలు అవతరించిన చందంగా భక్తుల స్నానాలు సాగాయి.

**విశ్రాంతి దశలో మేడారం, కన్నెపెల్లి పూజారులు ..** రెండు రోజుల పాటు పూజార్ల కొలువులో ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి నుండి గద్దెలకు, గద్దెల స్వస్థలానికి తిరుగు ప్రయాణం చేసిన పూజార్లంతా అలసి పోయారు. బుధ, గురు రెండు రోజుల పాటు దేవతల కొలువులో ఉన్నందున శుక్రవారం రోజంతా విశ్రాంతి తీసుకుంటున్నారు. మూడవ రోజు అయిన శనివారం రోజు మళ్ళీ పూజారులు దేవతల కొలువుకు చేరుకుంటారు. మేడారం, కన్నెపెల్లి గ్రామాలలో పూజార్లతో పాటు పూజార్ల ఇండ్ల నుండి మహిళలు సైతం ఉపవాస దీక్షల్లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, సిద్దబోయిన మునేందర్, కొక్కెర కృష్ణ, సిద్దబోయిన స్వామి, సిద్దబోయిన వెంకటేష్, సిద్దబోయిన సుధాకర్, బోజారావు, జనార్ధన్, ఆలయ ప్రధాన అర్చకులు సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్‌కుమార్, తదితరులు ఉన్నారు.

**నేడే సమ్మక్క సారలమ్మ దేవతలు వనప్రవేశం..** గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్నతో పాటు నలుగురిని శనివారం సాయంత్రం గద్దెలపై నుండి పూజారులు గమ్యస్థానాలకు చేరుస్తారు. డోలు వాయిద్యాలతో పోలీసు బందోబస్తు నడుమ 7.30 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటారు. దీంతో వన ప్రవేశ కార్యక్రమం ముగుస్తుంది.

**వనదేవతలను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..** తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకున్నారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల సుధీర్‌బాబు మంత్రి కొండా సురేఖతో పాటు అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వనదేవతలను దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని మొక్కుగా సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మేడారంలో జరుగుతున్న కుంభమేళాకు వచ్చి వనదేవతలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రితోపాటు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

**సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న గవర్నర్, కేంద్ర మంత్రి**

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్, కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా శుక్రవారం మేడారం మహాజాతరలో పాల్గొన్నారు. గవర్నర్ వనదేవతలను సందర్శించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మేడారం మహాజాతరలో గవర్నర్ హోదాలో మూడో సారి పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. గిరిజన ఆచార వ్యవహారాలకు అనుగుణంగా జరిగే జాతర సందర్భంగా దేశంలో గిరిజనులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్‌కు రాష్ట్ర మంత్రులు, అధికారులు స్వాగతం పలికారు.

## సమ్మక్క-సారలమ్మ దీవెనలతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి



హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** సమ్మక్క - సారలమ్మ దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్, జమ్మికుంట మండలంలోని వావిలాల, తనుగుల గ్రామాలలోని సమ్మక్క సారక్క దేవతలను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ దర్శించుకుని అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే వనదేవతల పండుగ అయిన సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా జాతర కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, ఎగ్గని శ్రీనివాస్, అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సదానందం తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 26 నుండి మలిదశ ప్రజాహిత యాత్ర ప్రారంభం

- హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ నుండి ప్రారంభం
- యాత్ర ఏర్పాట్లపై బీజేపీ నాయకులతో బండి సంజయ్ భేటీ




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 26 నుండి మలిదశ ప్రజాహిత యాత్రకు సిద్ధమయ్యారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రం నుండి మలిదశ యాత్ర ప్రారంభించనున్నారు. ప్రతిరోజు సగటున 10 గ్రామాల్లో పాదయాత్ర చేసేలా రూట్ మ్యాప్‌ను ఖరారు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర కొనసాగించాలని నిర్ణయించిన బండి సంజయ్ 26 నుండి మార్చి 1వ తేదీ వరకు హుస్నాబాద్, హుజురాబాద్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. అందులో భాగంగా శుక్రవారం బండి సంజయ్ కుమార్ బీజేపీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రజాహిత యాత్రకు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులతో యాత్ర ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా యాత్ర విజయవంతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన కార్యక్రమాలపై బండి సంజయ్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఇంచార్జ్ మీసాల చంద్రయ్య, మాజీ మేయర్ డి.శంకర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదు

మొదటి పేజీ తరువాయి..

సెప్టెంబర్ నుండి డిసెంబర్ నెల వరకు సంబంధించిన త్రైమాసిక సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు డిసెంబర్ 31 నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ శుక్రవారం సంబంధిత బ్యాంకు అధికారులు,సంబంధిత ఏజెన్సీ సంస్థలతో డిసిసి,డిఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు.గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు.జిల్లాలో సెప్టెంబర్ నుండి డిసెంబర్ మాసాల త్రైమాసికంలో వ్యవసాయ రుణాలకు సంబంధించి 1400 కోట్లు,వ్యవసాయ టర్మ్ రుణాలు 578 కోట్లు మంజూరు చేశామని తెలిపారు.అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి రెండవ విడతలో 5683 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు.సూక్ష్మ చిన్న,మధ్య తరగతి రుణాల కింద 330 కోట్లు,ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 192 మందికి మంజూరు చేశామని అన్నారు.పిఎంఎఫ్ఎంఈ కింద ఇప్పటికే 252 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఆశించినంత పురోగతి సాధించని బ్యాంకులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ అన్ని రకాల పథకాలు అమలయ్యేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్వశక్తి సంఘాలకు 586 కోట్లు,పట్టణ ప్రాంత సంఘాలకు 54.57 కోట్లు అందించామని తెలిపారు.అడిషనల్ కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ సరైన తాజా వివరాలు లేకుండా బ్యాంకు అధికారులైన,ప్రభుత్వ శాఖల అధికారులైన సమీక్ష సమావేశానికి రావొద్దని మందలించారు.జిల్లాలో ప్రైవేట్ బ్యాంకులు కొన్ని స్కీంలలో ఆశించిన స్థాయిలో ప్రగతి లేదని అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డిప్యూటీ హెడ్ ఆర్బీఐ ఎల్.డి.ఓ సాయితేజ రెడ్డి,నాబార్డు డిడిఎం మనోహర్‌రెడ్డి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ రాంప్రసాద్,డీఆర్డీవో సంపత్‌రావు,ఎస్సీ కార్పొరేషన్ ఈడి లక్ష్మీనారాయణ,జిల్లా అధికారులు,సాయిబాబా,ఎఫ్ఎల్‌సి కోట మధుసూదన్‌తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు,సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎంపీ బండి సంజయ్

- పునరావాసానికి అవసరమైన సహకారాలందిస్తానని హామీ
- ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరిన బండి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదంలో గుడిసెల దగ్ధమై సర్వస్వం కోల్పోయిన వడ్డెర బాధిత కుటుంబాలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. దగ్ధమైన గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు సంజయ్ వద్దకు వచ్చి తాము సరస్వం కోల్పోయామని వాపోయారు. కష్టపడి దాచుకున్న బంగారంతోపాటు ఉపాధి కల్పిస్తున్న యంత్రాలను, వాహనాలు సైతం అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయని వాపోయారు. తినడానికి తిండి లేని పరిస్థితుల్లో తమకు తాత్కాలిక బసను కల్పించడంతో పాటు భోజన వసతిని మీరే కల్పించాలని, నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి అందించారని పేర్కొన్నారు. కోల్పోయిన గుడిసెలను మళ్లీ వేసుకోవాలనుకుంటున్నామని, ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సానుకూలంగా స్పందిస్తూ అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. గుడిసెలు వేసుకుని తిరిగి జీవనాన్ని కొనసాగించేందుకు అవసరమైన షమాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. అనంతరం బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కరీంనగర్‌లో గత రెండు



దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని వడ్డెరలు నివసిస్తున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు బయలుదేరి వెళ్లిన సమయంలో వారు నివాసం ఉంటున్న గుడిసెలన్నీ సిలిండర్ పేలి దగ్ధమయ్యాయి. నిత్యావసర వస్తువులు, దాచుకున్న గోల్డ్ సహా సర్వస్వం కోల్పోయారు. విషం తెలిసిన వెంటనే బీజేపీ పక్షాన వారికి అన్ని విధాలా సహాయ సహకారాలందించాం అని, వారికి తిరిగి గుడిసెలు వేసుకునేందుకు సాయం చేస్తామని, ఉపాధికి అవసరమైన యంత్రాలను కోల్పోయారు. వాటిని కూడా అవసరమైన మేరకు సమకూరుస్తామని, ప్రభుత్వం వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి..

శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన తహసీల్దార్లతో ఓటరు జాబితా, పెండింగ్ కోర్టు కేసులు మీసేవ అప్లికేషన్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితలో డబుల్ చనిపోయిన వారి ఓటు ఉండకూడదని స్పష్టం చేశారు. ఓటు హక్కు తొలగింపు పై సమాచారం ఉండాలని అన్నారు. ఓటరు జాబితను మరోసారి చూసుకోవాలని అన్నారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ ఉంచవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న భూముల వివరాలు పక్కాగా సర్వే నెంబర్లతో సహా ఉండాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమి, భీమ్యానాయక్, ఆర్డీవో ఆనంద్ కుమార్, డీఈవో రమేష్ ఎడి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## టిజివో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని సన్మానించిన జగిత్యాల టిఎన్జీవోలు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

టిజివో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ బదిలీపై అబ్కారి శాఖ జగిత్యాల జిల్లా పర్యవేక్షకులుగా నియమితులై నేడు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టిఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎ.సత్యనారాయణను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు కలిసిమెలిసి సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకొద్దామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిజివో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయాదవ్,టిజివో జగిత్యాల జిల్లా కార్యదర్శి మామిడి రమేష్,కలెక్టరేట్ ఏఓ హనుమంతరావు,డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్,వెటర్నరీ ఎడి డాక్టర్ నరేష్,గణేష్,డా.రాజేంధర్‌రెడ్డి,మధుకర్,మహేష్,కిరణ్,అసద్,నగేష్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో జగిత్యాల జిల్లా క్రీడాకారల ప్రతిభ




జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

గత రెండు రోజులుగా సికింద్రాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో జగిత్యాల జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఒక వెండి,మూడు కాంస్య పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు,పాదం మహేంధర్,గువ్వ శ్రీనివాస్ తెలిపారు.భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలలో జగిత్యాల జిల్లా క్రీడాకారులు ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ తరుపున ఉచిత బాక్సింగ్ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.పథకాలు సాధించిన క్రీడాకారులను బాక్సింగ్ కోచ్ వంశీ, అసోసియేషన్ సభ్యులు మహిపాల్,గోవిందుల జలపతి, సాగర్,రాజు,రాజేంధర్,అరుణ్‌లు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో సత్తా చాటిన జగిత్యాల విద్యార్థులు



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో జగిత్యాల విద్యార్థులు సత్తా చాటారు.హైదరాబాద్‌లోని లాలాగూడలో ఈనెల 21 నుండి 23 వరకు జరిగిన బాక్సింగ్ పోటీలలో జగిత్యాల జిల్లాకు చెందిన అక్షయ్‌కి సిల్వర్ మెడల్,స్వరాలి,పవిత్ర,సాయి మణికి బ్రాంజ్ మెడల్ సాధించగా,దుగ్యాల రాఘవ్,సాయిచరణ్‌లకు సర్టిఫికేట్‌లు లబించాయి. ప్రతిభ చాటిన విద్యార్థులను జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మహేంధర్,కార్యదర్శి జి.శ్రీనివాస్, సాగర్, అరుణ్,మహిపాల్, మహేష్, నరేష్,కోచ్ వంశీకృష్ణలు అభినందించారు.

## గ్రామ రాజారాంపల్లి సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్న

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని రాజారాంపల్లి గ్రామం ధర్మపురి నియోజకవర్గ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని రాజారాంపల్లి గ్రామంలోని వన దేవతల సమ్మక్క సారలమ్మను దర్శించుకొని దేవతలకు నిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు.ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ దేవతల అనుగ్రహంతో నేను మొన్న జరిగిన ప్రమాదంలో ఆ తల్లుల దయవలన లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతో ఈ నియోజకవర్గంలోని ప్రజల దయవలన నేను బ్రతికి రెండవ పునర్జన్మ పొందాను.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి శైలేంధర్‌రెడ్డి ,కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.కాంగ్రెస్ కార్యకర్తలు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ శైలేంధర్‌రెడ్డి,గెల్లు శ్రీనివాస్,జాడి రాజేశం,ఏలేటి రాజిరెడ్డి,విజయ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మేడారం బందోబస్తును పర్యవేక్షించిన రామగుండం సిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ కుంభ మేళా సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు మేడారంలో బందోబస్తును శుక్రవారం పర్యవేక్షించారు. ప్రపంచంలోనే అతి పెద్ద జాతరగా పిలువబడే సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో కోట్లాది మంది భక్తులు వచ్చి వనదేవతలను దర్శనం చేసుకుంటున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు, నిఘాను చేపట్టిందని తెలిపారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ శుక్రవారం మేడారంలో ఏరియల్ సర్వేలో భాగంగా ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో ట్రాఫిక్, బందోబస్తును పర్యవేక్షించారు.

## దేశ భవిష్యత్ నిర్మాణంలో గ్రంథాలయాలు పాత్ర కీలకం


### - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ



**ముత్తారం, ప్రభాతవార్త:** దేశ భవిష్యత్ నిర్మాణంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ అన్నారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావి భారత పౌరులు తరగతి గదుల నుంచి వస్తారని, ఆ పౌరులను ఉన్నత శిఖరాలకు చేర్చి దేశ భవిష్యత్ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర గణనీయమైందని అన్నారు. పోటీ పరీక్షలకు పాల్గొనే యువకులు, పాఠకులు గ్రంథాలయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, ఎంపిటిసి పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఎంపిడిఓ లలిత, తహశీల్దార్ సుమన్, ఎంపిఓ వేణు మాదవ్ తదితరులున్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌లో శవం లభ్యం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని దేవంపల్లి గ్రామ ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తు తెలియని ఒక వ్యక్తి శవం లభించినట్లు మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం దేవంపల్లి గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్‌లో ఓవ్యక్తి శవం కొట్టుకు వస్తుందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించి, కొట్టుకు వస్తున్న శవాన్ని ఒడ్డుకు చేర్చారు. మృతదేహం జేబులో అడ్రస్ లేకపోవడంతో గుర్తు తెలియని శవంగా పోలీసులు గుర్తించినట్లు సీఐ తెలిపారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం మడక గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పాల్గొని వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులు పాడి పంటలతో సమృద్ధిగా పండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నోముల పద్మావతి ఇంద్రారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్, రాజోజుల శివ, గ్రామ శాఖ అధ్యక్షుడు గొర్ల కుమార్, నాయకులు నంద క్రాంతి, మల్లారెడ్డి, సదారెడ్డి, కోమల్ రెడ్డి, నరేష్, రవీందర్, పవన్, శ్రీధర్, రమేష్, కమిటి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించడం సరికాదు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించడం సరికాదని, కాంగ్రెస్‌ను విమర్శించే ముందు రాజకీయంగా ఎక్కడ నుండి వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సా రెడ్డి అన్నారు. రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ మచ్చలేని మనిషిగా గుర్తింపు పొందిన జీవన్‌రెడ్డిని ఎంపీ అరవింద్ మాట్లాడడం సబబు కాదని, జీవన్‌రెడ్డిని విమర్శించే స్థాయి అరవింద్‌కు లేదన్నారు. ఎంపీ అరవింద్ సంచలనాల కోసమే రెచ్చగొట్టే కామెంట్స్ చేస్తున్నారని, రాజకీయ జీవితంలో హుందగా వ్యవహరించి తన చిల్లర మాటలను మానుకోవాలన్నారు. పసుపు బోర్డు పేరుతో రైతులను మభ్య పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అరవింద్ ఓటమి తప్పదని, కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

## విద్యార్థినీకి అభినందన



రాయికల్, ప్రభాతవార్త

"సమయం వృధా చేస్తే జీవితం వృధా" అనే అంశంపై శ్రీసత్యసాయి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23, 2023లో నిర్వహించిన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని అల్లీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ జలధీజ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం, మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. మెట్‌పల్లి శ్రీసత్యసాయి దేవాయలంలో గురువారం విద్యార్థినీ జలధీజకు ప్రశాంసపత్రంతో పాటూ మెమొంటో అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీమతి తెలిపారు. వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## నిధుల మంజూరీ ప్రొసిడింగ్ అందజేత



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పటేల్‌రోడ్‌లోని రజక సంఘ భవనానికి అభివృద్ధి పనుల నిమిత ్తం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంఘ సభ్యుల అభ్యర్థన మేరకు రూ. 4లక్షల నిధులు విడుదల చేశారు. ఇట్టి నిధులు ప్రొసిడింగ్‌ను సంఘ సభ్యులకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల వెంటకనర్స య్య, నారాయణ, లక్ష్మీనారాయణ, శంకర్, అంజయ్య, శ్రీనివాస్, భూమయ్య, గంగాధర్, శేఖర్, చిన్ననర్స య్య, గంగాధర్, నర్సి ంలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్యాల విండో ఛైర్మన్ పై అవిశ్వాస పరీక్ష

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల సింగిల్ విండో ఛైర్మన్ రామ్ లింగారెడ్డి పై ఈనెల 7న ఏడుగురు డైరెక్టర్లు అవిశ్వాస నోటీస్ జిల్లా సహకార అధికారికి అందజేయగా ఈ మేరకు ఈనెల 24న శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో అవిశ్వాస నోటిసుపై బలపరీక్ష నిర్వహించేందుకు జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, అసిస్టెంట్ రిజిస్టర్ లు ఏర్పాట్లు చేశారు. కాగా విండో పరిధీలో 13 డైరెక్టర్ లు ఉండగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన రామలింగారెడ్డి ఛైర్మన్ గా నాలుగు సంవత్స రాలుగా కొనసాగుతుండగా ఇటీవల కొందరు కాంగ్రెస్ కు చెందిన డైరెక్టర్లు అవిశ్వాసానికి తిరగలేపగా శనివారం జరిగే బలపరీక్ష లో తమ సత్తా చూపేందుకు రెండు వర్గాలు, ఎవరికి వారే క్యాంపులు పెట్టినట్లు తెలుస్తోంది. కాగా ప్రశాంతంగా బలపరీక్ష నిర్వహించేందుకు అధికారులు, పోలీస్ భద్రత కూడా ఏర్పాటు చేస్తున్నారు.

## ప్రజలను చల్లంగా చూడాలని వన దేవతలను వేడుకున్న

### -ఎమ్మెల్యే విజయ రమణ రావు

### -ఎత్తు బంగారం పంచిన ఎమ్మెల్యే



ఓదెల, ప్రభాత వార్త:

వన దేవతలైన సమ్మక్క సారలమ్మ తల్లి ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు తెలిపారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర మహోత్స వంలో సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకుని ఎత్తుబంగారం ఇచ్చి వన దేవతలను మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ.... గత 50 సంవత్స రాల క్రితం కొలనూర్ గుట్టలలో వెలిసిన సమ్మక్క సారలమ్మ జాతర నడపడానికి కీర్తిశేషులు అప్పటి సర్పంచ్ వెంకటేశ్వర రావు భక్తుల సౌకర్యం కొరకు ఈ స్థలాన్ని సూచించారు. వారి పేరు ఇప్పటికి స్థిరస్థాయిగా ఉంటుందని, అదే విధంగా సమ్మక్క సారలమ్మ జాతర ఇప్పటికి అంగరంగ వైభవంగా సాగుతుందని, వన దేవతల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ అమ్మవార్లను వేడుకున్నానని తెలిపారు. గతంలో సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధికి కృషి చేశానని, మళ్ళీ వచ్చే జాతర కు వచ్చే భక్తుల సౌకర్యం కొరకు చుట్టుపక్కల గ్రామాల నాయకులతో చర్చించి వాళ్ళ సలహాలతో తారు రోడ్డు నిర్మాణానికి, అలాగే సిసి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని వారన్నారు. ఈ సందర్భంగా జాతర కమిటి సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణ రావుతో పాటు జాతరకు వచ్చిన నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ డేవిడ్ స్వామి రెడ్డి, వైస్ ఛైర్మన్ కొల్లూరి రామచంద్రం, కాల్వ శ్రీరాంపూర్, మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్, అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, గోపరపల్లి ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సామ మనమ్మ శంకర్, నాయకులు ఆకుల మహేందర్, జైపాల్ రెడ్డి, బైరి రవి, చీకట్ల మొండయ్య, పిట్టల రవి కుమార్, కర్రె సంజీవ రెడ్డి, ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్, మధ్యల గట్టు యాదవ్, పర్ష రమేష్, మద్దెల నర్స య్య, చొప్పరి రాజయ్య, అమ్ముల బిక్షపతి, రెడ్డి రజనీకాంత్, కుంచం మల్లయ్య, రాచర్ల రాకేష్, తుమ్మల సదయ్య, శ్రీకాంత్ యాదవ్, కాసారపు ఐలయ్య గౌడ్, తుమ్మల బాపు గుండేటి కృష్ణస్వామి, మాటూరి వెంకట స్వామి, జాతర నిర్వాహణ కమిటి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## మంత్రిని కలిసిన కోరుట్ల నాయకులు



కోరుట్ల, ప్రభాతవార్త

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కోరుట్ల యూత్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. కోరుట్ల నియోజకవర్గానికి నిధులు మంజూరీ చేయడం వల్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జీ కటుకం చంద్రశేఖర్, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాదారపు తేజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన ఈర్నాల శ్రీనివాస్ ప్రమాదవశాత్తు ఇటీవల మెట్‌పల్లి వదర కాలువలో పడిచనిపోయాడు. ఆయన కుటుంబాన్ని రాష్ట్ర కాం గ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. జువ్వాడి వెంట తిరుమల గంగాధర్, కొంతం రాజం, చిట్యాల లక్ష్మీనారాయణ, అందె మారుతి తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన పద్మశాలీలు



రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన పద్మశాలీ సంఘ సభ్యులు ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డిని తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డితో సంఘ సమస్యలను వివరించి, పరిష్కరించాలని కోరారు. స్పందించిన జీవన్‌రెడ్డి సమస్యల పరిష్కారానికి, పద్మశాలీ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు జక్కుల రవీందర్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, యూత్ అధ్యక్షుడు జక్కుల సాగర్, బండి రాజయ్య, సతీష్, వెంకటేష్, జగదీష్, రాజు, వంశీ, రంజిత్, రాజ్‌కుమార్, నాగరాజు, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జన సంద్రమైన ఎక్కల్‌దేవి గుట్ట



గొల్లపల్లి,ప్రభాతవార్త :
మండలంలోని చిల్వాకోడూర్ ఎక్కల్‌దేవి గుట్ట వద్ద జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా సమ్మక్క తల్లి గురువారం సాయంత్రం గద్దెపైకి చేరుకుంది.జాతర ప్రాంగణాలు జనాలతో కిక్కిరిసాయి.భక్తులు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. సమ్మక్క,సారలమ్మ గద్దెలపై భక్తులకు దర్శనమిస్తున్నారు.కుంకుమ భరిణ రూపంలో అమ్మవారు ఊరేగుతూ గద్దెపైకి వచ్చారు. బోనాలు,పూనకాలు,నృత్యాలు,డప్పు చప్పులతో వేలాది మంది రాగా సమ్మక్క వనం నుంచి జనంలోకి వచ్చింది.జై సమక్క తల్లి, అంటూ భక్తుల నినాదాలతో పూజారులు,నిర్వాహకులు పూజలు చేసిన అనంతరం అమ్మవారు గద్దెపై కొలువుదీరారు.తల్లి కూతుర్ల రాకతో ఎక్కల్‌దేవి గుట్ట జనసంద్రమైపోయింది.ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు చేశారు.భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి అనేకమంది తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ప్రత్యేక గుడారాలు వేసుకొని బస చేశారు.నిర్వాహకులు భక్తులకు,ఉచిత వైద్యం,విద్యుత్ సరఫరా స్థలాల కేటాయింపు ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టడంతో పాటు మంచినీటి సరఫరా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు గందే భాస్కర్,చేని రాములు, లక్ష్మణ్, గందం పరందాములు,బూస రాజేంధర్,అల్లాడి సత్తయ్య,అల్లాడి వెంకన్న,అత్తె రాజయ్య,చేన సాంబయ్య,కట్కూరి రమేష్‌లు ఏర్పాట్లు చేశారు.

# హరిత జగిత్యాలకై లక్ష్యంగా కృషి

**పట్టణ చివరి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు**

**రోడ్డు డ్రైనేజీల అభివృద్ధే ధ్యేయం**

**మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
మౌళిక సదుపాయాల కల్పన,స్వచ్ఛ,హరిత జగిత్యాల లక్ష్యంగా,పట్టణాభివృద్ధి ధ్యేయంగా 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను రూపొందించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్ తెలిపారు.ఇట్టి సమావేశంలో యందు పురపాలక సంఘం జగిత్యాల బడ్జెట్ 2024 -25 ఆర్థిక సంవత్సరంకు గాను రూ.62.40 కోట్ల బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదించడం జరిగింది.పట్టణంను హరిత జగిత్యాల లక్ష్యంగా గ్రీన్ బడ్జెట్‌కు బడ్జెట్ యందు 10 శాతం నిదులు రూ.2.76 కోట్లు కేటాయించడం జరిగింది.పట్టణ ప్రజారోగ్య రీత్యా పారిశుద్ధ్య నిర్వహణకు రూ.3.23 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు నిమిత్తం,వీలిన గ్రామాల అబి వృద్ధి, వెనుకబడిన తరగతుల, మైనార్టీల,మురికి వాడల ప్రాముఖ్యం కలిగిన వార్డుల అభివృద్ధి, పార్కులు, ఆటస్థలాలు, పబ్లిక్ టాయిలెట్స్, ఓపెన్ జిమ్‌లు,స్ట్రీట్ వెండర్ జోన్స్ ఆధునిక జంతు వదశాలల నిర్మాణం, శాస్త్రీయమైన పద్ధతిలో డంపింగ్ యార్డులు ,ఘణ ద్రవ వ్యర్థాల నిర్వాహణ ,మొదలగు వాటికి రూ.3.98 కోట్లు అంచనా బడ్జెట్ మిగులులో 1/3 కేటాయించి వెనుకబడిన తరగతులు,మైనార్టీలు,మురికి వాడల ప్రాముఖ్యం కలిగిన నివాసిత ప్రాంతం అభివృద్ధి దశలో ఉన్న ప్రాంతం కొత్తగా విలీనమైన ప్రాంతంలోని పనులు సంక్లిష్టమైన మౌలిక సదుపాయాలు అవసరాలపై మిగిలిన బడ్జెట్‌లో 1/3 భాగం నిదులు రూ.1.99 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్,గౌరవ కౌన్సిల్‌సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,కమిషనర్ పి.అనిల్‌బాబు,టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీనివాస్,టిపిఎస్ తేజస్విని,జెఎఓ గణేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-I,2

**ఇతర ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1,2 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో భర్తీ చేయబడే ఇతర ఉద్యోగాల పోటీ పరీక్షల శిక్షణ కొరకు నోటిఫికేషన్ 23.02.2024 తేదిన జారీ చేయబడిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో 100 మందికి రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వబడుతుంద న్నారు.ఇందులో ఎస్సీలకు 75 శాతం,ఎస్టీలకు 10 శాతం,బిసిలకు 15 శాతం సీట్లు ఉంటాయని,మొత్తంగా 33 శాతం సీట్లు మహిళలకు 5శాతం సీట్లు వికలాంగులకు రిజర్వ్ చేయబడ్డాయి.భోజనం,వసతి,ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ,స్టడీ మెటీరియల్స్,డిజిటల్ క్లాసులు,రెఫరెన్సుకై వందలాది పుస్తకాలు,నిరంతర మూల్యాంకనకై వారాంతపు పరీక్షలు మొదలగునవి కలిగిన ఈ శిక్షణ ఐదు నెలల పాటు కొనసాగుతుందని తెలిపారు.ఈ స్టడీ సర్కిల్‌లో ప్రవేశానికై ఎంపిక,పోటీ పరీక్ష,ద్వారా నిర్వహించబడుతుందని వివరించారు.అట్టి పరీక్షకై నేటి నుంచి అనగా ఫిబ్రవరీ 23,2024 నుండి,స్టడీ సర్కిల్ వెబ్‌సైట్ నందు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ధరఖాస్తు చేసుకునేందుకు ఆఖరి తేది మార్చి 6, 2024 పరీక్ష యొక్క హాల్ టికెట్లు మార్చి 7వ తేది నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అని అన్నారు.పోటీ పరీక్ష మార్చి 10, 2024 నాడు ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించబడుతుందని అన్నారు.ఈ ప్రవేశానికై ధరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు.అర్హులైన ,ఆసక్తి కలిగిన జిల్లాలోని నిరుద్యోగ,ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ ,వికలాంగుల అభ్యర్థులందరు సంబంధిత సర్టిఫికేట్స్ సిద్ధంచేసుకొని సంబంధిత వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలియజేశారు.

# లలితామాత ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పూజలు

**ఆలయ పక్షాన ఎమ్మెల్సీకి సన్మానం**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీ చక్ర లలితా మాతా ఆలయంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు పాలేపు అజయ్‌శర్మ జీవన్‌రెడ్డి గోత్ర నామాధులతో అర్చనవేసి ఆశీర్వదించారు.అనంతరం ఆలయ పక్షాన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సన్మానించారు.అలాగే పొలాసలోని వేయి లింగాల ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం,కటారి చంద్రశేఖర్‌రావు,బండ శంకర్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతలను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



గొల్లపల్లి,ప్రభాతవార్త :
మండలంలోని చిల్వాకోడూర్ ఎక్కల దేవి గుట్ట వద్ద సమ్మక్క-సారలమ్మలు గద్దెల పైకి వచ్చి దర్శనమిస్తుండగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలను చల్లంగా చూడాలని దేవతలను వేడుకున్నారు.ఆయన వెంట తాజా మాజీ సర్పంచ్‌లు సరసాని తిరుపతి రెడ్డి,నేరెళ్ల సత్యనారాయణగౌడ్,నాయకులు భీమ సంతోష్,దాసరి తిరుపతిగౌడ్,నేరెళ్ల మహేష్,గండి బుజ్జులు,కొండ్ర గంగారెడ్డి, అశోక్, వెంకటేష్,నవీన్ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## పట్టణ సమస్యలపై నిధులు ఎక్కువగా కేటాయించాలి

**బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
అభివృద్ధి కొరకు,పట్టణ సమస్యలపై నిధులు ఎక్కువగా కేటాయిం చాలని బిజెపి ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి పేర్కొన్నారు.జగిత్యాల మున్సిపల్ సమావేశ మందిరంలో శుక్రవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ బడ్జెట్ 57 కోట్ల చిల్లరతో అంచనా తయారు చేసి ఇవ్వడం జరిగింది.దీనికి ముఖ్యంగా పూర్తి మెషిన్స్ ఖర్చులు ఎక్కువగా చూపించి అభివృద్ధి కొరకు నిధులు కేటాయించకుండా చూపెట్టడం జరిగింది.అలాగే ఈసారి కేంద్రం ప్రభుత్వం నిధులు తప్పా రాష్ట్ర ప్రభుత్వ నిధులను చూపెట్టడం లేదు అలాగే అభివృద్ధి కార్యక్రమాలపై కేటాయించాలని స్థానిక పారిశుద్ధ్యంపై కూడా నిధులు కేటాయించి బడ్జెట్ తయారు చేయవలసిందిగా వాస్తవానికి పోయినసారి యాక్చువల్ బడ్జెట్ 40 కోట్ల రూపాయలతో జరిగింది. ఈసారి కేవలం అమౌంట్ పెంచి బడ్జెట్ ఎక్కువగా చూపిస్తున్నారు.కేవలం బడ్జెట్ ఎక్కువగా చూపించకుండా సరైన మార్గాన అభివృద్ధి కొరకు,పట్టణ సమస్యలపై నిధులు ఎక్కువగా కేటాయించాలని కోరారు.

## ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**ఎంపి ఎన్నికల్లో జీవన్‌కు మద్దతు పలుకుతామని హామీ**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మద్దతు పలుకనున్నట్లు జగిత్యాల ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు.శుక్రవారం జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ స్వగృహంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యులు ఆత్మీయ సమ్మేళనంలో శాసనమండలి సభ్యులు జీవన్‌రెడ్డి పాల్గొని మద్దతు కోరారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు ఎరవెల్లి సురేష్,ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్,జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులు కమాటాల శ్రీనివాస్,రిటైర్డ్ ఎండోమెంట్ అధికారి ఊటూరి ప్రభాకర్‌తో పాటు పలువురు ఆర్యవైశ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం



ధర్మపురి,ప్రభాతవార్త :
ధర్మపురి శివారున నిర్వహిస్తున్న సమ్మక్క -సారలమ్మ జాతర ఉత్సవాల్లో శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై మన వన దేవతలను దర్శించుకున్నారు.స్థానిక భక్తుల తో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఉత్సవాల్లో పాల్గొనడంతో భక్తుల సంఖ్య అధికంగా పెరిగింది.ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల సందడి కనిపించింది.

## కౌన్సిలర్‌ను పరామర్శించిన జువ్వాడి



మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్ యామ రాజయ్య అన్న కొడుకు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డిలున్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**



మెట్‌పల్లి – ప్రభాతవార్త :

అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా సక్రమంగా పనులు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని కొనరావుపేట, రాజేశ్వర్‌రావుపేట గ్రామాల్లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామప్రజలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి, నియోజకావర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర మంత్రులతో మాట్లాడి సంబంధితా శాఖల ద్వారా మరిన్ని నిధులు నియోజకవర్గంకు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా నిధులు మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, లక్ష్మణ్, రాహుల్, రాహుల్ జగన్, జీవన్, సాయిరెడ్డి, రవి, భూమేష్, గంగారెడ్డి, జక్కని పరాందాం, పులింటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

**-సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగురామగౌడ్**

మల్లాపూర్ – ప్రభాతవార్త :



గీతా కార్మికులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగురామగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని గీతా కార్మికులు తాటి ఈత వనాలను పెంచుకోవడానికి ప్రతి గ్రామంలో 5ఎకరాలు కేటాయిస్తానని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందని కానీ దాన్ని అమలు చేయలేకపోయిందన్నారు. కొత్తగా వచ్చిన ప్రజా ప్రభుత్వం గీతా కార్మికుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని భూమిని కేటాయించడంతో పాటు తాటి ఈత వనాల పెంపకానికి తోడ్పాటు అందించాలన్నారు. అలాగే గీతా కార్మికులకు 10లక్షల వ్యక్తిగత ప్రమాద ఇన్సూరెన్స్‌తో పాటు వారికి ఉపాధి మార్గంగా పెంచాలని ప్రభుత్వంను కోరారు.

## సికింద్రబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే మృతదేహానికి నివాళులర్పించిన కోరుట్ల ఎమ్మెల్యే



మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :

శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సికింద్రబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతదేహానికి కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌కుమార్ శుక్రవారం ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## మెట్‌పల్లి నూతన డిఎస్పికి సన్మానం




మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి నూతన డిఎస్పిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఉమ మహేశ్వర్‌రావును శాలువతో సన్మానించారు. అలాగే మెట్‌పల్లి మర్కాజి ఇంత జామీ కమిటీ మిల్లత్ ఏ ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి వెంకటేష్, శ్యామల దినేష్, గుడ్ల హరీష్, ఫారుక్ ఆలీ, మహ్మద్ షకీల్, ఆజర్ మహ్మద్, ఆఫ్రోజ్ మహ్మద్, సమియోద్దిన్, సాజిద్, మసూద్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం



మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్‌గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమీషనర్ మోహన్‌ని కాంగ్రెస్ పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మన్ శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లూరి వెంకటేష్, షేక్ మహ్మద్, తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త

## బిఆర్ఎస్ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యం



మెట్‌పల్లి – ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలనలో అప్పుల పాలు చేసిందే తప్ప అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామంలో శుక్రవారం కాం గ్రెస్ నాయకులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చినవే అని, రైతు బంధు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారికి పెద్ద మొత్తంలో లాభం చేకూరిందని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో వారి కార్యకర్తలకే సంక్షేమ పథకాలు ఇవ్వడం సిగ్గుచేటని, ధరణిలో లోపాలు సరిచేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిపిరెడ్డి నర్సారెడ్డి, ఎస్సి సెల్ మండలాధ్యక్షుడు నేరేళ్ళ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పుండ్ర నవీన్, కాటిపెల్లి నరేష్, సీనియర్ నాయకుడు భూమరెడ్డి మగ్గిడి, కుంటా గంగారెడ్డి, మంగతునాయక్, రాకేష్, రమేష్, తదితరులున్నారు.

## కుల సంఘాల భవనాల నిర్మాణంకై ఎంపి కోటా నుండి నిధులు మంజూరు



మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

కుల సంఘాల భవనాల నిర్మాణం కోసం ఎంపి నిధుల నుండి రూ.70లక్షలనుకోరుట్ల నియోజకవర్గంకు ఎంపి అర్వింద్ ధర్మపురి మంజూరు చేసినట్లు బిజెపి కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేంధర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో నాలుగు మండలాలకు, కోరుట్ల-మెట్‌పల్లి పట్టణాలలో కుల సంఘాల సంక్షేమం కోసం ఎంపి అర్వింద్ నిధులు కేటాయించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలో ప్రధాని మోడి బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. దేశంలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ కేవలం బిజెపితోనే సాధ్యమని, మోడి నాయకత్వాన్ని దేశ ప్రజలు ఔర్ ఎక్ బార్ దేశ ప్రధాని మోడిని గెలిపించుకోబోతున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, మండలాల అధ్యక్షుడు బింగి వెంకటేష్, బాయ్ లింగారెడ్డి, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# సంతు సేవాలాల్ అశయ సాధనకు పాటు పడుదాం

### ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్
### - ఘనంగా 285వ సేవాలాల్ జయంతి వేడుకలు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

సంతు సేవాలాల్ అశయ సాధనకు పాటు పడుదాం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన సంతు సేవాలాల్ 285 జయంతి వేడుకలలో ప్రభుత్వ విప్ శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి సంతు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు.

సమాజంలో ఒక ఆద్యాత్మిక వేత్తగా సాంఘిక దురాచారలు రూపు మాపేందుకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. బ్రిటిష్ పరిపాలన పోరాటం చేస్తూ దేశ స్వతంత్రానికి తన వంతు పాత్ర పోషించారని అన్నారు. గిరిజన జాతికి మార్గదర్శిగా జాతి కోసం సేవ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మత్తు పదార్థలకు దూరంగా ఉంటు మంచి నడవడికలో నడవాలని బోధించారని గుర్తు చేశారు. సేవాలాల్ జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. సేవాలాల్ అడుగుజాడల్లో ముందుకు నడవాలని సూచించారు. జిల్లా అభివృద్ధి విషయంలలో ఎలాంటి ఆపోహలు పెట్టుకోవద్దని అన్నారు. గిరిజనులు పోడు భూముల పట్టల విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జడ్పిచైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కాంగ్రెస్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, జడ్పిటిసి కళవతి, మంగ కిరణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**దేశంలోనే ప్రధాన ఉత్పత్తి రంగ వ్యవసాయం**
**జాతీయస్థాయిలో రైతాంగాన్ని కేంద్రం ఆదుకోవాలి**
**కేంద్రం రైతులు రుణ విముక్తులను చేయాలి**
**కేంద్రం పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలి**
**బిజెపి విజయ సంకల్ప యాత్ర ఎందుకు..?**
**ఢిల్లీలో రైతులు ధర్నా చేస్తున్నందుకా..?**
**వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్దత కల్పించాలి**
**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

దేశంలో రైతాంగ అభివృద్దే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి ఏం చేశారని బాజాపా విజయ సంకల్ప యాత్ర చేస్తున్నారని అన్నారు. వ్యవసాయంపై ఆధారపడ్డ రైతాంగం ఢిల్లీ సరిహద్దులో కనీస మద్దతు ధర కోసం ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు గానీ అంబానీ,ఆదానిలాంటి పెట్టుబడి దారులకు ఎన్‌పి అకౌంట్ల ద్వారా రుణవి ముక్తులను చేశారన్నారు. రైతులను రుణ విముక్తులను ఎందుకు చేయరని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మద్దతు ధరకు చట్టభద్దత కల్పిస్తే రైతు మద్దతు ధర పొందే అవకాశం ఉంటుందన్నారు. నిత్యవసర ధరలపై పట్టించుకోవడం లేదని, పెట్రోల్ ధరలు తగ్గించకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. పదేళ్లుగా పెట్టుబడిదారుల కోసమే పనిచేశారని పేదలకు కాదని మండిపడ్డారు. గతంలో రైతులు ఉద్యమాలు చేయలేదని నేడు పంటల మద్దతు ధర కోసం ఉద్యమాలు చేస్తున్నారన్నారు. దేశంలో ప్రధాన ఉత్పత్తిరంగం వ్యవసాయ రంగమని వ్యవసాయ ఉత్పత్తులను మద్దతు ధర కల్పించి కేంద్రం రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రైతుల రుణమాఫీ చేయాలని గతంలో పెట్రోల్ డీజిల్ ధరలు తక్కువగా ఉండేవని నేడు పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు. బడా వ్యాపారులకు కేంద్రం కొమ్ముగాస్తుందని దేశంలో రైతులు ఢిల్లీలో మద్దతు ధరపై ధర్నాలు రాస్తారోకోలు చేసే బిజెపి మాత్రం విజయ సంకల్ప సభ యాత్రలు చేయడమేంటని మండిపడ్డారు. వెంటనే జాతీయ స్థాయిలో రైతన్న ఆదుకొని బాధ్యత బిజెపి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్, బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, మన్సూర్ మహంకాళి రాజన్న, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన



గంభీరావుపేట, ప్రభాతవార్త:

మత్తు పదార్థాలకు బానిసయి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం ద్వారా కలిగే అనార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం ద్వారా మునుముందు సైకాలజికల్, మెంటల్, ఫిజికల్‌గా పలు సమస్యలు వస్తాయని, నేటి యువత అనవసర కార్యకలాపాలకు సమయం వృధా చేసుకోకుండా, మంచి భవిష్యత్తు ఏర్పర్చుకోవాలని కోరారు. మార్చి 3న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో 5కెఎం రన్ ఉంటుందని ఆసక్తి గల విద్యార్థులు ఆయా మండల కేంద్రాల్లోని పోలీస్‌స్టేషన్ల నందు ఉదయం 5గంటల వరకు ఉండాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసులతో పాటు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు



పాలకుర్తి, ప్రభాత వార్త:

పాలకుర్తి మండలంలోని ఈసాల తక్కలపల్లి, వేమునూర్ సమ్మక్క సారలమ్మ దేవతలకు భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం దేవతలు గద్దెల వద్ద ఆసీనులై ఉండడంతో పెద్ద ఎత్తున భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. పిల్లాపాపలతో, పాడి పంటలతో సుఖంగా ఉండాలని వారు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఇదే క్రమంలో పలువురు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కూడా అమ్మవారు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుని కోరికలు విన్నవించుకున్నారు. టిఆర్ఎస్ నాయకులు కేశవరం సిమెంట్ కర్మాగారం కార్మిక న్యాయం మాజీ కార్మిక నాయకుడు కౌశిక హరి దంపతులు, బసంత్ నగర్ ఎంపిటిసి పాత భాగ్యలక్ష్మి రవీందర్ తమ కుటుంబ సభ్యులకు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా గోమాత పూజ

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరి ్సంహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎంపి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ దేవాలయంలో ప్రతి శు క్రవారం గోమాతకు దాతల సహకారంతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గోపూజకు సహకరించిన మంత్రి ప్రగడ వంశీ శరత్, కొత్తకొండ సుదర్శన్‌రావు, ఆరెల్లి రామకృష్ణగౌడ్, పోగంటి రంగరామానుజన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై వ , అశోక్, బ్రహ్మం, ఆలయ సిబ ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సంత్‌సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

### -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

ఈనెల 24న మిర్యాలగూడలో జరగనున్న సంత్‌సేవాలాల్ జయంతి ఏర్పాట్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్‌లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్‌సేవాల్ జయంతికి బంజారా నాయకలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బంజారా భవన్ వరకు ర్యాలీ, బంజారా మహిళల వేషాధారణ, డప్పువాయిద్యాలు, కోలాట బృందంచే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవితేజ, నాగునాయక్, సిద్ధునాయక్, దశరథనాయక్, సీతారాంనాయక్, మాన్యానాయక్, పాచ్చునాయక్, రాకేష్, మంగ్యానాయక్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో మార్చి 2నుండి 4వ తేది వరకు జరిగే 70వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొనే సూరా ్యపేట జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక కొరకు అర్హులైన పురుష అభ్యర్థులు ఎంపిక కొరకు రావాలని సూరా ్యపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, నామా నర్సి ంహారావులు శు క్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.
















**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని గుమ్లాపూర్, ఆర్నకొండ, రాగంపేటలలో జాతర మహోత్సవాలలో భక్తజనం పోటెత్తిన్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెమీద కొలువై ఉండగా అశేషా భక్తులు నిలువేత్తు బంగారం, ఒడిబియ్యం, వస్త్రాలను సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాతర కమిటి సభ్యులు ప్రత్యేక చర్యలను తీసుకున్నారు.



# జగజ్జననికి.. జననీరాజనం





## జనజాతర సందోహం



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని గుమ్లాపూర్, ఆర్నకొండ, రాగంపేటలలో జాతర మహోత్సవాలలో భక్తజనం పోటెత్తిన్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెమీద కొలువై ఉండగా అశేషా భక్తులు నిలువేత్తు బంగారం, ఒడిబియ్యం, వస్త్రాలను సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాతర కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలను తీసుకున్నారు.

# జగజ్జననికి.. జననీరాజనం



## జనజాతర సందోహం



హుజూరాబాద్ వార్త

# విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

### తప్పిన ప్రాణనష్టం 9లక్షల ఆస్తినష్టం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల సత్యనారాయణ టింబర్‌డిపో ఎదురుగా ఉన్న మూడు అంతస్తుల భవనంలో శుక్రవారం విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. పుల్లూరి భద్రయ్యకు చెందిన భవనంలో బోర్నపల్లికి చెందిన నాంపల్లి సుమన్ అనే ఆర్ఎంపి గత తొమ్మిదేళ్లగా కుటుంబంతో కలిసి అద్దెకుంటున్నారు. శుక్రవారం తన స్వగ్రామం బోర్నపల్లి అహల్యనగర్‌లో



ఇటీవల సొంత ఇల్లు కట్టుకుని త్వరలో గృహప్రవేశం చేయనుండగా, సమ్మక్క-సారలమ్మ మొక్కులు చెల్లించుకునేందుకు భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి వెళ్లగా, విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగి ఫ్రిడ్జ్‌లో మంటలు చలరేగి, ఇంట్లోని విలువైన ఫ్రిడ్జ్, బీరువా, మంచం, బీరువాలో ఉన్న 4లక్షల 40వేల నగదు మంటలకు ఖాళీ బూడిద అయిపోయినట్లు తెలిపారు. బీరువాలో దాచుకున్న 3తులాల బంగారం, నగలు సైతం కరిగి మద్దయిపోయినట్లు తెలిపారు. ఇంటి చుట్టు మంటలు వేగంగా వ్యాపించగా కిటికి అద్దాలు పగిలి పొగలు రావడంతో చుట్టపక్కల వారు గమనించి సుమన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించి, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేసే సరికి విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో సుమారు 9లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు సుమన్ తెలిపారు. విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో సర్వస్వం కోల్పోయిన బాధితుడు సుమన్‌ను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుని బంధువుల కోరుతున్నారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జర్నలిస్ట్ శంకర్‌పై జరిగిన దాడి హేయమైన చర్య : సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జర్నలిస్ట్ శంకర్ పై జరిగిన దాడి హేయమైన చర్య అని, దాడి చేసిన గుండాలని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ నిజాన్ని నిర్భయంగా తెలియజేసే జర్నలిస్ట్ లపై దాడులు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభం అయిన మీడియా, మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం మంచి సంస్కృతి కాదని తెలిపారు. దాడి చేసిన వారు ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వం జర్నలిస్ట్ శంకర్ కి ఆయన మీడియా కార్యాలయానికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి సారే, చీరే సమర్పణ



జమ్మికుంట, ప్రభాత వార్త: కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరు కళ్యాణాన్ని శుక్రవారం నిర్వహించగా జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఒడి బియ్యం, చీరే, సారే లను సమర్పించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న తిరు కళ్యాణాన్ని వాసవి వనిత క్లబ్ సభ్యులు అందరూ అమ్మవారి సేవలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి ఒడి బియ్యంతో పాటు చీరే... సారే అందించామని కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను చింపడం హేయమైన చర్య..

జమ్మికుంట, ప్రభాత వార్త:



సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను రాత్రి సమయంలో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు చింపడం హేయమైన చర్య అని జమ్మికుంట మున్సిపల్ 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతకాల అనిల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు సంబంధించిన ఫ్లెక్సీలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ రోడ్డులో ఏర్పాటు చేసుకోగా గురువారం రాత్రి కొంత మంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులను రెచ్చగొట్టడానికి పాల్పడుతూ ఫ్లెక్సీలు చింపడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న సిసి కెమెరాల ఆధారంగా ఎవరు ఫ్లెక్సీలను చింపినారో గుర్తించి నియోజకవర్గ ఇంచార్జీ ఆదేశాల మేరకు వారిపై కేసులు పెడతామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## సమ్మక్క సారలమ్మ దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి : ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్, ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవతలను హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ కౌన్సిలర్లు, పాతకాల రమేష్, గాజుల భాస్కర్, ప్రదీప్, భోగం వెంకటేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.. రమనీయం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం..

### స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం కమనీయం.. కడురమనీయంగా వైభవంగా నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన స్వామివారి తిరు కళ్యాణానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రాధిక దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. భక్తులు స్వామివారికి కళ్యాణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా వీక్షించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుగురు సదానందం దంపతులు, ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, ఆలయ అర్చకులు దేవాలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో సమ్మక్కకు మొక్కులు చెల్లించుకున్న ప్రణవ్

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లిలో పరిపాటి వేణుగోపాల్ రెడ్డి, పరిపాటి పవన్ రెడ్డి, కోర్కల్ లో క్రర వినయ్ రెడ్డి, చల్లూరు గడ్డం కుమార్ ఆధ్వర్యంలో గ్రామాల్లో కొనసాగుతున్న సమ్మక్క సారలమ్మ లను హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మండల పార్టీ అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి తో పాటు తమ నాయకులు రఘుపాల్ రెడ్డి, రాకేష్ రెడ్డి, సతీష్ గౌడ్, నల్లా కొండల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్ నాయకులతో కలిసి శుక్రవారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మండల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీణవంకలో సమ్మక్క సారలమ్మ లకు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే కౌశిక్

వీణవంక, ప్రభాత వార్త:



తన స్వగ్రామమైన వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మలకు శుక్రవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తమ కుటుంబ సభ్యుల సమేతంగా కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట వీణవంక గ్రామ బిఆర్ఎస్ నేతలు ఉన్నారు.

## సింగరేణి కార్మికుల కొంగు బంగారం
# గోదావరి సమ్మక్క-సారలమ్మ జాతర

- 34 సంవత్సరాల నుంచి కార్మికుల ఆరాధ్య దైవం
- నేటితో ముగియనున్న జనగామ గోదావరి సమ్మక్క జాతర
- వేలాది మంది కార్మికులు తల్లులను దర్శించుకున్న జాతర





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల ఆరాధ్య దైవం గోదావరిఖని ప్రాంతంలో జనగామ గోదావరి నది ఒడ్డున వెలసిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర. ఈ జాతర 1992 నుంచి ఇక్కడ జరుగుతుంది. అదేవిధంగా ఏటేటా భక్తులకు విశ్వాసం, నమ్మకం పెరిగి లక్షల సంఖ్యకు భక్తులు పెరగడం గమనార్హం. ప్రస్తుతం బుధవారం నుంచి జరుగుతున్న జాతరకు కూడా దాదాపు గడిచిన మూడు రోజులలో రెండు నుంచి మూడు లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇక్కడి నుంచి మేడారం జాతర దూరం తగ్గడంతో చాలామంది భక్తులు మేడారం జాతర పోయి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నప్పటికీ ఇక్కడ జాతర కూడా సందర్శిస్తున్నారు. గోదావరిఖని బి గెస్ట్‌హౌస్ సమీపంలోని సారలమ్మ గుడి నుంచి సారలమ్మ దేవతను గిరిజన సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించి సారలమ్మను గద్దెకు తరలించారు. ఆ సమయంలో కూడా ఎమ్మెల్యే స్వయంగా సమీక్షించారు. దాదాపు రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఉండే జాతర గద్దెలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో గిరిజన వాయిద్యాలతో భక్తి శ్రద్ధలతో తరలించారు. ఇక ఆ తరువాత నుంచి శుక్రవారం రాత్రి వరకు పోలీసు అధికారులు గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, టూటౌన్ సిఐ ప్రసాద రావు స్వయంగా పర్యవేక్షణలో గట్టి బందోబస్తు నిర్వహించారు. సింగరేణి సంస్థ వారు కూడా గోదావరి నది వద్దనే రెస్క్యూ టీం ఏర్పాటు చేయడం, పోలీసు అధికారులు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. అందరూ సమన్వయంతో జాతర నిర్వహించారు. జాతర కమిటీ సభ్యులు కూడా అనుభవంతో అన్ని పనులు సవ్యంగా జరిగేటట్లు సహాయ పడ్డారు. జాతరను నిర్వహకులు కూడా అన్ని సౌకర్యాలు అనుభవంతో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. గడిచిన వారం రోజుల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు అంకిత భావంతో పని చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సరైన చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్య నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పాతపల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు, కాల్వ లింగస్వామి, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, ముస్తాఫా, మారెల్లి రాజిరెడ్డి, కొలిపాక సుజాత మల్లయ్య తదితరులు ప్రత్యేకంగా జాతర స్థలాన్ని సందర్శించి ఏర్పాట్లు చేశారు. అయితే ఈ సారి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రత్యేక శ్రద్ధ వహించి, భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించారు. మరో ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ప్రతి సారి మున్సిపల్ కార్పొరేషన్ నుంచి దాదాపు ఒక కోటి రూపాయల నిధులు వెచ్చించే వారు కానీ ఈసారి ఎమ్మెల్యే చొరవ వలన రామగుండం ప్రాంతంలోని పరిశ్రమల నుంచి నిధులు సేకరించి, జాతర సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా అన్ని విషయాలు చర్చించి, పరిశ్రమల వారి నుంచి ఏర్పాటుచేయడం ఒక ప్రత్యేకతని చెప్పవచ్చు. జాతర జరిగే మూడు నాలుగు రోజుల పాటు నిరంతరం విద్యుత్ సరఫరా, అలాగే గోదావరి నది నుంచి శుద్ధి చేసిన తాగునీటి సరఫరా చేయడం ఈసారి ప్రత్యేకతలుగా చెప్పవచ్చు.

# మోడీ ప్రభుత్వం రైతులపై జరిపిన కాల్పులను ఖండించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పాసవిక దాడులకు నిరసనగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర పిలుపులో భాగంగా గోదావరిఖని లేబర్ కోర్టు వద్ద పైలాన్ చౌరస్తాలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణలు మాట్లాడుతూ పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరీ వద్ద కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి), ఇతర రైతు డిమాండ్ల అమలుకై శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై రబ్బరు బుల్లెట్ కాల్పులు జరపడాన్ని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తరుపున తీవ్రంగా ఖండించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పాసవికంగా జరిపిన పోలీసు కాల్పుల్లో 23 ఏళ్ల శుభకరన్ సింగ్ అనే యువ రైతు మరణించడం జరిగిందని అన్నారు. ఈ మోడీ పాసవిక దాడిలో దాదాపు 160 మంది దాక రైతులకు గాయాలు అయ్యాయని, నిరసనలు చేస్తున్న యువతను, రైతులను దేశ శత్రువులుగా మోడీ ప్రభుత్వం పరిగణిస్తున్నదని అన్నారు. కాల్పులకు ఆదేశించిన పోలీసు ఉన్నతాధికారిని వెంటనే అరెస్ట్ చేయాలని, శుభకరన్‌సింగ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించి, కోటి రూపాయల



నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాయకులు ఈ.నరేష్, ఎ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్, ఎం.దుర్గయ్య, ఎన్‌సి బాబు, కె.ధర్మేందర్, రాజేశం, నర్సయ్య తదితరులున్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలంలోని గూడెం, కొండాపూర్ గ్రామాలలో శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ కార్యక్రమాలు జరిగాయి. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ 2023-24 నిధుల ద్వారా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాగా పనులను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే దళిత, గిరిజనుల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడే పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫించన్లు, ఉద్యోగాలు, అనర్హులకు ఇప్పించుకున్నారని అన్నారు. అఖరికి



గొర్ల పంపిణీ కార్యక్రమంలో కూడా స్కాములు చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఊరికి నలుగురు మాత్రమే బాగు పడ్డారని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేదవాడికి ప్రభుత్వ ఫలాలు చేకూరుతాయని అన్నారు. ఇన్ని రోజుల నుంచి మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదని, కేవలం ఎలక్షన్లకు మాత్రమే మమ్మల్ని వాడుకొని వదిలేశారని, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన రెండు నెలల్లోనే సిసి రోడ్డు పనులను ప్రారంభించి తమ బాధని అర్థం చేసుకొని పరిష్కరిస్తున్నారని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, జడ్పిటిసి గుండం నర్సయ్య, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, గూడెం, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సడిమెల బాలయ్య, గాంత రాజు, ఎస్సీ సెల్, బిసి సెల్, యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా, మండల, పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల రామగుండం ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సికింద్రబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం పట్ల రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తాను శాప్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించినప్పుడు కుటుంబంతోపాటు కంటోన్మెంట్‌లో ఉండేవాడనని, తమ ఇంటి పక్కకే మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సాయన్న కుటుంబ ఉండేదని,ఆ కుటుంబంతో తమ కుటుంబానికి మంచి అనుబంధం ఉండేదని తెలిపారు. బంగారు భవిష్యత్ ఉన్న ఆ కుటుంబంలోని బిడ్డ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలోమృతి చెందడం మానసికంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రామగుండం ఎమ్మెల్యేకు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ పోరాట ఫలితంగా తెలంగాణ పట్టణ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (టియుఎఫ్ఐడిసి) నుంచి రామగుండం కార్పొరేషన్‌కు 100 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, సీనియర్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకులు మడిపల్లి మల్లేష్, కొప్పుల శంకర్, 27వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు విజయ్, నాయకులు మాలెం మధు తదితరులున్నారు.

## వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ్



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని నీరుకుల్ల, తొగర్రాయి సమ్మక్క సారలమ్మ తల్లులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు శుక్రవారం దర్శించుకున్నారు. నీరుకుల్లలో ఎమ్మెల్యే తన ఎత్తు బెల్లం అప్పజెప్పి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లుల దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అందరికీ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా వనదేవతల చూపు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. నీరుకుల్ల చైర్మన్ నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ రమణా రావుకు ఘనంగా స్వాగతం పలికి, సన్మానించారు. అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన్నాయక్ దామోదర్, ముస్త్రాల రవీందర్, చిలుక సతీష్, గుండ మురళీ, చంద్రయ్య గౌడ్, అనిల్ తదితరులున్నారు.

## సిఎం హామీతో జర్నలిస్టుల హర్షం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

శుక్రవారం శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర పర్యటన సందర్భంగాఅమ్మవార్లను దర్శించుకొని మొక్కులు సమర్పించుకున్న అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో దగా పడ్డ మీడియా సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో తీపి కబురు అందించనుందని ప్రకటించిన నేపథ్యంలో జిల్లా జర్నలిస్టుల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది. త్వరలోనే ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను నియమించి, పలు సంఘాల బాధ్యుల అందరితో చర్చించి, వారి విన్నపాల మేరకు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్న భక్తజనం

**- జనంతో కిక్కిరిసిపోయిన కేశవపట్నం**

శంకరపట్నం, ప్రభాత వార్త:

వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా శుక్రవారం పౌర్ణమి రోజున కేశవపట్నం గ్రామంలో ఆశేష భక్తజనంతో కిక్కిరిసిపోయింది. వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ కుంభమేళాగా ప్రతి రెండేళ్ళకోకసారి తెలంగాణ ప్రజల భక్తి భావంతో వనం నుండి జనంలోకి సమ్మక్క సారలమ్మను తీసుకువచ్చి జాతర కోయ పూజారులచే అత్యంత భక్తిశ్రద్ధలతో



నిర్వహిస్తారు. శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరకు పౌర్ణమి రోజున జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు జాతరకు హాజరై మొక్కులను చెల్లించుకున్నారు. ఈ జాతరలో భక్తులకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని సౌకర్యాలను తహశీల్దార్ జోగినపల్లి అనుపమ రావు, ఎంపిడివో శ్రీవాణి, ఎంపివో ఖాజాబషీరోద్దిన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, నిర్వహణ కమిటి చైర్మన్ గుర్రం స్వామి, ఈవో మారుతి రావు, కమిటి సభ్యులు భక్తులకు సకల సదుపాయాలను ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ భద్రతను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త

## శ్రీ మత్స్య గిరీంద్ర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపి వినోద్ కుమార్



శంకరపట్నం, ప్రభాత వార్త:

సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకుని కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ శుక్రవారం కేశవపట్నంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని, మండలంలోని కొత్తగట్టు గుట్టపై గల శ్రీ మత్స్యగిరింద్ర స్వామి 2024 బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ వనదేవతలైన సమ్మక్క సారలమ్మ దీవెనలతో శ్రీ మత్స్య గిరింద్ర స్వామి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు పాడిపంటలు పండి అభివృద్ధి చెంది ప్రజారోగ్యం గా ఉండాలని అమ్మవార్లను, స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్, నాయకులు సతీష్ రెడ్డి, మేకల కుమార్, యూత్ నాయకులు నాంపల్లి ఆదిత్య, నాంపల్లి శ్రీధర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక మనో నిబ్బరం కలిగి ఉంటే విజయం వర్తిస్తుంది

**- వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి**



చొప్పదండి ప్రభాతవార్త:

పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు మానసిక మనో నిబ్బరం కలిగి ఉంటే విజయం తప్పకుండా వరిస్తుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలో పదవ తరగతి ఇంటర్మీడియ్ విద్యార్థులకు పరీక్షలు విద్యార్థుల విజయాలు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు భయానికి గురికాకుండా పుస్తకపఠనం చేస్తే మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. పరీక్షల పట్ల భయం అనేది మనసులో ఉచుకోవద్దని, ఆభయానిన వీడితే విజయం మీకు బానిస ఆవుతుందని అన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమైన దశ అని సూచించారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో పుస్తక పఠనం చేస్తే తప్పకుండా మార్కుల శాతం పెరుగుతుందని అన్నారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులు అడిగిన పలు మానసిక సమస్యలకు సమాధానం ఇచ్చారు. ఈసందర్భంగా గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి విజయాలను సాధించాలని సూచించారు. తమ గురుకుల విద్యార్థులకు వాళ్ల అంశాలపై అవగాహన పరిచిన వ్యక్తి వికాస నిపుణులు బొట్ల రామస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల సిబ్బంది పాల్గోన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియామకం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన విద్యాసాగర్‌ను చొప్పదండి మండల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ, చొప్పదండి నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షులు ముత్యం శంకర్ ఉత్తర్వులను జారీ చేశారు. శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతులమీదుగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం మరింత కష్టపడుతానని, యువతను ప్రోత్సహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు శివసేనా రెడ్డి, కరీంనగర్ జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు పడాల రాహుల్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అద్యక్షులు ముత్యం శంకర్, చొప్పదండి మండల అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, వైస్ ఎంపిపి మునిగాల చందు విజయలక్ష్మి, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, కౌన్సిలర్లకు, మండల, పట్టణ నాయకులందరికి యూత్ కాంగ్రెస్ నాయకులందరికి ధన్యవాదములు తెలిపారు.



## విద్యార్థులకు ఓటుపై అవగాహన తప్పనిసరి

**- ఎంపిపి చిలుక రవీందర్**



చొప్పదండి ప్రభాతవార్త:

విద్యార్థులకు ఓటుపై అవగాహన తప్పనిసరి అని ఎంపిపి చిలుక రవీందర్ నెహ్రూ యువకేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ రాంబాబు, మండల తహసీల్దార్ జక్కని నరేందర్‌లు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో నెహ్రూ యువకేంద్రం నవతరం యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఓటు నమోదుపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు వినియోగంలో 100శాతం ఓటింగ్ జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి, నవతరం అసోసియేషన్ అద్యక్షులు సాయిగణేష్, గురుకుల సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సమ్మక్క సారలమ్మలు గద్దెపై కొలవై ఉండగా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు చొప్పదండి, గుమ్లాపూర్, ఆర్నకొండ గ్రామాలలో ఆయన సమ్మక్క సారలమ్మ లను సందర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కాంగ్రెస్ హయంలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రతినిధులు నాయకులు జాతర కమిటి సభ్యులు పాల్గోన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల బదిలీలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పూదరి రాజు రామడుగు మండల తహశీల్దార్ కార్యాలయానికి బదిలీ కాగా, సీనియర్ అసిస్టెంట్ ఇ సంతోష్ జమ్మికుంట నుండి చిగురుమామిడికి బదిలీపై వచ్చారు. అదే విధంగా ఇక్కడ పనిచేస్తున్న ధరణి ఆపరేటర్ ఎం శ్వేత హుజురాబాద్‌కు బదిలీ కాగా, గంగాధర మండలం నుండి ధరణీ ఆపరేటర్‌గా పి అఖిల చిగురుమామిడికి బదిలీపై వచ్చినట్లు రెవెన్యు శాఖ తెలిపింది. గత కొన్ని సంవత్సరాల నుండి ధరణీ సేవల్ని అందించి బదిలీపై వెళ్ళిన ధరణీ ఆపరేటర్ శ్వేతను గురువారం రోజున తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇప్ప నరేందర్, డిప్యుటీ తహశీల్దార్ పార్థసారథి, ఆర్ఐ శైలజ, సర్వేయర్ మౌనిక, జూనియర్ అసిస్టెంట్ విజయ, రికార్డు అసిస్టెంట్ స్వేత, కంప్యూటర్ అపరేటర్ భగత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు మేడి అంజయ్య గుడ్ బై...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు మేడి అంజయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అబివృద్ధిని ఆకాంక్షించి బిఆర్ఎస్ పార్టీలో చేరాను. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న సర్పంచ్‌లను విస్మరించి అప్పుల పాలు చేయం మూలంగా కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని, మరి కొంతమంది సర్పంచ్‌లు బార్యపిల్లల ఒంటిపై ఉన్న నగలను తాకట్టుపెట్టి ప్రజలకు ఇచ్చిన మాటకోసం పనులు పూర్తి చేశారని, ఇంకొంతమంది సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అప్పులు తీర్చలేక, చేసిన పనులకు పెండింగ్ బిల్లులు ఎప్పుడు వస్తాయోతెలువక కొట్టుమిట్టిడుతున్నారని ఈ సంఘటనలు నన్ను ఎంతో కలిసివేశాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టీలో ఉండలేక రాజీనామా చేస్తున్నట్లు గా తెలిపారు.

## బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన గంట అజయ్ (24) జమ్మికుంట మున్సిపాలిటీ మండలం మాచనపల్లి మూలమలుపు వద్ద ఉన్న తాటి చెట్టును డీకొని మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. బోర్నపల్లి గ్రామానికి చెందిన అజయ్ మేనత్త ఇల్లు మాచనపల్లికి వచ్చి, తిరిగి తన ద్విచక్ర వాహనంపై బోర్నపల్లికి వెళ్తుండగా మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి తాటిచెట్టును డీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ప్రైవేట్ కేబుల్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మృతునికి తల్లి-తండ్రి సుమలత, సదయ్య, చెల్లెలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# ముంపు గ్రామాల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

-- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-- అనుపురంలో కుట్టు శిక్షణ, మిల్లెట్ ఫుడ్ తయారీ ప్రారంభం



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

ముంపు గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల మత్స్యకారులకు కేజ్ కల్చర్ లో భాగంగా రాహు, బొచ్చె, బంగారు తీగ తదితర చేప పిల్లల పెంపకంపై అవగాహన సదస్సును వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారులు మత్స్యకారులకు కేజ్ కల్చర్ చేపల పెంపకం పై వీడియో ద్వారా వివరించారు. ఈ యూనిట్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఉందని తెలిపారు. తక్కువ స్థలంతో తక్కువ పెట్టుబడితో అధిక లాభాన్ని పొందడమే దీని లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం మత్స్యకారులకు కేజ్ కల్చర్ పై అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... ముంపు గ్రామాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి కేజ్ కల్చర్ చేపల పెంపకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో చేపల పెంపకంతో లాభాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ముంపు గ్రామాల సమస్యలు త్వరలో పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్య మానేరు ప్రాజెక్టు పరిధిలో మొత్తం 1600 మత్స్యకారుల కుటుంబాలు రిజిస్టర్ అయి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మొత్తం 1100 కుటుంబాలకు ఉపాధీ కల్పించేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి మాట్లాడుతూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్థికంగా రాణించాలని ఆకాక్షించారు.

**– ముంపు గ్రామాల మత్స్యకారులకు సువర్ణ అవకాశం..**

చేపల పెంపకం ముంపు గ్రామాల మత్స్యకారులకు సువర్ణ అవకాశమని కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. యూనిట్ మొత్తం విలువ రూ. 3 లక్షలని, దానిలో పురుషులకు 40 శాతం, మహిళలకు 60 శాతం సబ్సిడీ ఉందని వెల్లడించారు. గ్రామంలోనే నోడల్ బ్యాంక్ ఆధ్వర్యంలో రేపటి నుంచి శిబిరం ఏర్పాటు చేస్తామని, అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరిస్తామని వివరించారు. చేపల పెంపకం పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా టూర్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అర్హులంతా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే అనుపురంలోని శాలివాహన సంఘ భవనంలో మొదటి విడత అనుపురం, రుద్రవరం, కోడుముంజ, చింటల్ ఠాణ గ్రామాల్లో డిఆర్‌డిఏ సౌజన్యంతో మహిళలకు టైలరింగ్ లోని వివిధ మోడల్ లలో ఆధునాతన ఫ్యాషన్ డిజైనింగ్, మిల్లేట్స్ ఆధారిత ఆహార ఉత్పత్తుల తయారీ పైశిక్షణ తరగతులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ హాజరై ప్రారంభించారు. విప్ మాట్లాడుతూ.... మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్, మిల్లేట్ ఆధారిత ఆహార పదార్థల తయారీపై 15 రోజులు శిక్షణ ఇస్తారని, ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల దాకా తర్ఫీదు ఉంటుందని వివరించారు. మహిళలకు ఉదయం టిఫిన్, భోజనం, స్నాక్స్ ఉన్నాయని తెలిపారు. శిక్షణ కాలంలో రోజు రూ. 50 ఇస్తారన్నారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికం గా ఎదగాలని పేర్కొన్నారు. ుట్టించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. పేపర్ బ్యాగులు కుట్టిస్తే వేములవాడ ఆలయం, అలాగే పట్టణంలోని దుకాణాల్లో తీసుకునేలా ప్రయత్నం చేస్తామని భరోసా ఇచ్చారు.

**-- కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం....**

అనుపురంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ప్రారంభించారు. మహిళలు శిక్షణ కాలంలో నేర్పించే అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డిఆర్‌డివో శేషాద్రి, నాబార్డ్ ఏజిఎం మోహన్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, ఎంపిపి బూర వజ్రమ్మ, జడ్పిటిసి మ్యాకల రవి తదితరులు ఉన్నారు.

# బండి సంజయ్ పై మాజీ ఎమ్మెల్యే విమర్శలు అర్ధరహితం

మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ ఎన్నో ఏళ్ళుగా సవాళ్లను ఎదుర్కొని నేడు భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగి ప్రజల కోసం పరితపిస్తున్న తమ నాయకుడు సంజయ్ పై చొప్పదండి ఎమ్మెల్యే చేసిన విమర్శలు అర్థరహితమని మల్యాల మండలం బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి ఎమ్మెల్యేగా ఏం సాధించావో ప్రజలు ఎందుకు తిరస్కరించారన్నది ముందు తెలుసుకోవాలని అన్నారు. కరోనా విపత్తు సమయంలో అందుబాటులో ఉంటూ స్వయంగా హెల్త్ సెంటర్లకి, ప్రభుత్వ ఆసుపత్రులకు లక్షలు వెచ్చించి మల్టీ పర్పస్ బెడ్లు, ఆక్సిజన్ సిలిండర్లు, హెల్త్ కిట్లు అందజేసి ప్రజల ప్రాణాలు కాపాడిన వ్యక్తి బండి సంజయ్ అని ఆయన పేర్కొన్నారు.

# వనదేవతలకు జనం మొక్కులు

-వైభవంగా సమ్మక్క, సారలమ్మ జాతర

-నేడు వనంలోకి వనదేవతల ప్రవేశం



మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని వేగురుపల్లి, కొండపల్కల, దేవంపల్లి, లింగాపూర్ గ్రామాలలో సమ్మక్క, సారలమ్మ జాతర అత్యంత వైభవంగా శుక్రవారం జరిగింది. ప్రతి రెండేళ్లకోసారి వచ్చే వనదేవతల సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఏర్పాట్లు కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. శుక్రవారం వనదేవతలకు మొక్కులు చెల్లించేందుకు భక్తులు లక్షలాది మంది తరలివచ్చారు. పిల్లాపాపలను పాడిపశువులను చల్లంగా చూడాలని దేవతలకు ఎత్తు బంగారం, చిన్నారులకు తలనీలాలు, మొక్కులు చెలించారు. వేగురుపల్లి–నీరుకుల్ల గ్రామాల మానేరు ఒడ్డున జరిగే సమ్మక్క, సారలమ్మ జాతరకు లక్షకు పైగా జనం దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు గద్దెల వద్ద కిక్కిరిసి పోయారు. శనివారం సమ్మక్క, సారలమ్మ గద్దెల నుండి తిరిగి వన ప్రవేశం చేయనుంది. గత రెండేళ్ల క్రితం సమ్మక్క,సారలమ్మ జాతరకు వచ్చిన భక్తులకు మానేరు వాగులో గుడారాలు వేసుకుని రెండురోజులుపాటు ఉండేవారు. ఈ ఏడాది సమ్మక్క జాతరకు వచ్చిన ఉండడానికి సౌకర్యం లేక జనం కేవలం మొక్కులు చెల్లించుకుని తిరిగి వెళ్లిపోయారు. వచ్చే సమ్మక్క జాతర వరకైన భక్తుల సౌకర్య కోసం ఉండడానికి పలు సౌకర్యాలను ఏర్పాటు చేసే విధంగా అధికారులు ఆలయ కమిటీ సభ్యులు ఆలోచన చేయాలని పలు గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు.

**-ట్రాఫిక్‌తో భక్తుల ఇక్కట్లు**

వేగురుపల్లి–నీరుకుల్ల గ్రామాల మానేరు ఒడ్డున నిలిచిన వనదేవతలు సమ్మక్క, సారలమ్మ జాతర మేడారం తర్వాత మినీ మేడారంగా భక్తులు చెప్పుకుంటారు. అలాంటి వేగురుపల్లి, నీరుకుల్ల జాతరకు వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చినవారికి ట్రాఫిక్ ఇబ్బందులతో జనం ఎర్ర ఎండలో చుక్కలు చూశారు. వేగురుపల్లి నుండి వెళ్లే వాహనాలు గర్రపల్లి, నీరుకుల్ల గ్రామాల వైపునుండ వచ్చే వాహనాలు గుడి సమీపంలోని కమాన్ వద్దకు రావడంతో రాకపోకలకు సుమారు గంటన్నర సమయం ట్రాఫిక్‌తో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్‌ను నియంత్రించవలసిన పోలీస్ శాఖవారు విధి నిర్వహణలో విఫలం చెందడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జాతర భక్తులతో కొనసాగుతున్నప్పటికీ సాయంత్రం అయ్యే సమయానికి జాతర వద్ద రెండు మండలాలకు సంబంధించిన పోలీసులు సంబంధిత అధికారులు ఏ ఒక్కరు కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రక్షణ కల్పించవలసిన పోలీస్‌శాఖ ఎక్కడ కనిపించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూలో నిలబడి అరగంటలో దర్శనం చేసుకుని బయటికీ వెళ్తే, గుడి సమీపంలో నుండి మానేరు బ్రిడ్జిపైకి వెళ్లాలంటూ వాహనాల ట్రాఫిక్‌తో నడిచే భక్తులకు వాహనదారులకు సుమారు గంటన్నర పట్టిందని పలువురు ఆరోపిస్తున్నారు.

# వేములవాడ వార్త

## వన దేవతలను దర్శించుకున్న జివిఆర్



మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని కొండపల్కల గ్రామంలోని సమ్మక్క, సారలమ్మ జాతరలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొని వన దేవతలను దర్శించుకున్నారు. జిల్లా ప్రజలను వనదేవతలు చల్లంగా చూడాలని నిలువెత్తు బంగారాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రామంచ గోపాల్‌రెడ్డి, రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీ గట్టు రజితశ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, మాజీ ఎంపీటీసీ జనగామ శంకర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకుడు కడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడి మృతి



జమ్మికుంట, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన గంట అజయ్ (23) అనే వ్యక్తి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మాచనపల్లి మూలమలుపు వద్ద తాటి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... బోర్నపల్లి గ్రామానికి చెందిన అజయ్ వారి మేనత్త ఇల్లయినా మాచనపల్లి గ్రామానికి వచ్చాడు. తిరిగి తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా మూలమలుపు వద్ద తాటి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ప్రైవేట్ లో ఉద్యోగం చేస్తున్నాడు. మృతునికి తల్లి సుమలత, తండ్రి సదయ్య ఒక చెల్లెలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఓడేడులో హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించేందుకు వచ్చిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీకి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్ విజ్ఞప్తి చేశారు. హెల్త్ సబ్ సెంటర్ లేక గ్రామస్తులు ముత్తారం మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని, వెంటనే గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన వెంట రత్నం సందీప్, రాకేష్ తదితరులున్నారు.



## నేడు చింతలపాలెం మండలంలో మంత్రుల పర్యటన..

- మంత్రులు పర్యటిస్తున్న స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు
- నక్కగూడెం గ్రామంలో లిఫ్టుకు శంకుస్థాపన
- దొండపాడు గ్రామంలో ఇన్నోవేరా ఫ్యాక్టరీకి శంకుస్థాపన
- కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





చింతలపాలెం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

నేడు చింతలపాలెం మండలంలోని నక్కగూడెం, దొండపాడు గ్రామాలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డ్డిలు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకటరావు శుక్రవారం మంత్రులు పర్యటించనున్న స్థలాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నక్కగూడెం గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం శంకుస్థాపన కార్యక్రమం అనంతరం దొండపాడు గ్రామంలో రూ.40 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న ఇన్నోవేరా ఫ్యాక్టరీకి శంకుస్థాపన కార్య క్రమాలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్య క్రమాల అనంతరం జువారి సిమెంట్ పరిశ్రమలో భోజనం చేసి మేళ్లచెరువు మై హోం సిమెంట్ పరిశ్రమకు బయలుదేరి వెళ్లి అక్కడనుండి హెలికాప్టర్ ద్వారా హైద్రాబాద్‌కు వెళ్లనున్నట్లు తెలిపారు. సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార క్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీష్‌రెడ్డి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, రెవి న్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



మఠంపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనలను శుక్రవారం ప్రారంభించారు. ప్రధాన రహదారినుండి హోసన్న మందిరం దారినుండి వివి హైస్కూల్ వరకు సిసి రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నుండి రూ.20 లక్షల నిధులు మంజూరు కావడంతో ఈ పనులు ప్రారంభించారు. త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదూరి కిశోర్‌రెడ్డి, ఎంపిటిసి నర్సయ్య, గాదె లూర్దుమరెడ్డి, వల్లపుదాసు మహేష్‌గౌడ్, కర్నె వెంకటేశ్వర్లు, దైదా రాయలు, గాదె జయభారత్‌రెడ్డి, బోయపాటి ఆంతోనిరెడ్డి, గాదె చిన్నపరెడ్డి, మల్లెబోయిన గోపయ్య, శౌరి,వెంకటేశ్వర్లు, మన్నెం రామచంద్రారెడ్డి, రత్నం, ఏసుమల్ల నర్సయ్య, రామయ్య, జానీబాషా తదితరులు పాలొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సారధ్యంలో గ్రామీణ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి



నేరేడుచర్లటౌన్ ఫి బ్రవరి 23 ప్రభాతవార్త

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారధ్యంలో గ్రామీణ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పాలకవీడు ఎంపిపి భూక్యా గోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని యల్లాపురం, సజ్జాపురం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన రూ.15 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌నాయక్‌తో కలిసి వేరు వేరుగా ఆయా గ్రామాలలో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత ్వం గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్య ం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాలకవీడు మండలానికి ఇప్పటికే రూ.3 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారన్నారు. పాలకీడు మండల సర్వతోముఖాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, ఎంపిటిసిలు యశోద రామారావు, దొంగల వెంకటయ్య, మాజీ సర్పంచ్‌లు నరసింహారావు, వల్లపరెడ్డి, శేషిరెడ్డి, సతీష్, చాంద్‌పాషా, అజీజ్, వెంకటరెడ్డి, చిన్న రాంరెడ్డి, రామలింగయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగయ్య, పంచాయితీ కార్యదర్శులుతదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నేరేడుచర్లటౌన్ ఫి బ్రవరి 23 ప్రభాతవార్త

రైతులు తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర కావాలని పోరాడుతూ ఢిల్లీ ముట్టడికి వస్తున్న రైతులపై మోడీ ఆదేశాల మేరకు హర్యానా ప్రభుత్వం కాల్పులు జరిపి ముగ్గురు రైతుల మరణానికి కారణమైన దారుణ హత్యాకాండను ఖండిస్తూ సిపిఐ ఎంల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో నేరేడుచర్లలో శుక్రవారం ప్రధాన కూడలి వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ కార్యదర్శి వాస పల్లయ్య మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం నల్లచట్టం రద్దు చేస్తానని హామీ ఇచ్చి మోడీ నేటివరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తే దానిని నిరసనగా లక్షల మంది రైతులు నల్ల చట్టాలు రద్దు చేసి పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో ధర్నా చేస్తుంటే పోలీస్‌ల కాల్పుల్లో ముగ్గురు యువ రైతులు చనిపోయారని, ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని దీనికి కారణమైన హర్యానా ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు సత్యమ్మ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సయ్యద్‌హుస్సేన్, నియోజకవర్గ కోశాధికారి వాసా కరుణాకర్, సీనియర్ నాయకులు ఎర్రమల్ల శ్రీను, కారింగుల సత్యం, రంగయ్య, లక్ష్మయ్య, దుర్గమ్మ, షాజిబా, జానకమ్మ, అలివేలు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## బహుమతులు అందజేయడం గొప్ప అనుభూతి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

కేరళ రాష్ట్రంలోని చెన్నర, మలప్పురం జిల్లాలోని ప్రతిష్మాత్మక మౌలానా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ అండ్ కామర్స్ నిర్వహించిన కోడ్ ఎక్స్:టెక్ ఫెస్ట్ - 2024లో పాల్గొన్న వారిలో విజేతలకు మండలానికి చెందిన నర్రా ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజేతలకు బహుమతులు అందించడం తనకు ఎంతో గొప్ప అనుభూతిని ఇచ్చిందని అన్నారు.

## ప్రిన్సిపాల్‌గా మారం



## వెంకటరమణారెడ్డి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా॥ మారం వెంకటరమణారెడ్డిని నిమమిస్తూ రిజిస్ట్రార్ అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఒక కాంట్రాక్టు అధ్యాపకునిగా ప్రారంభమయిన తన ఉద్యోగ ప్రస్థానం అంచెలంచెలుగా ఎదుగుతూ కళాశాల ప్రిన్సిపాల్ స్థాయికి ఎదిగిన క్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.ఉస్మానియా పరిధిలో పిజీ కళాశాల కాంట్రెక్టు అధ్యాపకునిగా చేరిన ఆయన విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందిన తర్వాత జరిగిన నియామకాల్లో శాశ్వత అధ్యాపకునిగా నియమితులై, అనేకమైన పదవులను నిర్వహించి తన ప్రతిభను నిరూపించుకున్నారు.దీర్ఘకాలంగా యునివర్సిటీ పౌరసంబంధాల అధికారిగా, హాస్టల్స్ డైరెక్టర్‌గా, టూరిజం మేనేజ్మెంట్ కోఆర్డినేటర్‌గా, మేనేజ్మెంట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా డెవలప్మెంట్ ఆఫీసర్‌గా అనేకమైన పదవులనను సమర్ధవంతంగా నిర్వహించారు.తన నియామక పత్రాన్ని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందుకుని వారికి కృతజ్ఞతలు తెలిపారు.తమ సహచర అధ్యాపకులు ప్రిన్సిపల్‌గా నియమితులవడం పట్ల తోటి అధ్యాపకులు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వాలంటీర్లకు అవగాహన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, ఎన్ఎస్ఎస్ యూనిట్ -4,5 ఆధ్వర్యంలో నూతన వాలంటీర్స్‌కి జాతీయ సేవా పథకం యొక్క ప్రముఖ్యత గురించి కళాశాల ప్రిన్సిపల్ మరియు చైర్మన్ ఆకుల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ కోరె వాలంటీర్లకు చక్కని అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రొ॥ఆకుల రవి, డా॥ మద్దిలేటి నీలకంతం



శేఖర్, డా॥స్వప్న మరియు కళాశాల వాలంటీర్లు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యంను పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం ప్రకారం నల్లగొండ డిటిసిఎస్ స్వామితో కలిసి మండల కేంద్రంలోని లారీ ఆఫీస్ ఎదురుగా గల ధనలక్ష్మీ రైస్‌మిల్ ఎదురుగా ఉన్న రేకుల షెడ్డులో సుమారు 22 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు.ఈ బియ్యంను

## ఆత్మరక్షణ విద్య అందరికీ అవసరం :ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త.

ఆత్మరక్షణ విద్యలో అందరికీ అవసరమని, ముఖ్యంగా మహిళలు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ తీసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కరాటే క్రీడలకు ప్రభుత్వ పరంగా సహాయ, సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్‌లో వచ్చే నెల మార్చి 3వ తేదీన ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కరాటే పోటీల బ్రోచర్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కె.వసంత్ కుమార్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను విజయవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వ పరంగా కరాటే క్రీడకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. వేములవాడలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించడం అభినందనీయమని, ప్రస్తుత సమాజంలో ఆత్మ రక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పోటీల చీఫ్ ఆర్గనైజర్ అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ పోటీలకు సుమారు 600, 800 మంది క్రీడాకారులు, 60 మంది ఆఫీసియల్స్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సీనియర్ కరాటే మాస్టర్లు కూరగాయల శ్రీనివాస్, దండుగుల తిరుపతి, లోలోపు రాజు, మానుపాటి తిరుపతి, కస రాజశేఖర్ రెడ్డి, కనికరపు రాజశేకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్‌లపై నెగ్గిన అవిశ్వాసం



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణా రెడ్డిలపై అవిశ్వాసం నెగ్గింది. ఫిబ్రవరి 8న డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణ నోటీసులు సంబంధిత అధికారులకు అందించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం సబ్‌రిజిస్టర్ రాంమోహన్ ముత్తారం మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో అవిశ్వాస తీర్మాణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 10 మంది డైరెక్టర్లు చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్లపై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లుగా సబ్ రిజిస్టర్ ప్రకటించారు. త్వరలోనే నూతన చైర్మన్, వైస్ చైర్మన్లను డైరెక్టర్లు ఎన్నుకోనున్నారు.

## సమ్మక్క సారలమ్మలకు బోనాలు



ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ప్రతి రెండేళ్ల కోసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామస్తులు వనదేవతలకు బోనాలు సమర్పించారు. శుక్రవారం బొప్పాపూర్ గ్రామంలోని ప్రతి కుటుంబం నుంచి అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు బోనాలను వండుకొని వచ్చారు. ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలను వండుకొని, నెత్తిన పెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, డిజె సౌండ్‌ల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించి, సమ్మక్క సారలమ్మ గద్దెలకు చేరుకొని భక్తి శ్రద్ధలతో తయారు చేసిన బోనాలను అమ్మవార్లకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు, పశు సంపదను చల్లంగా చూడాలని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వేడుకున్నారు. బోనాల ఊరేగింపుతో బొప్పాపూర్ గ్రామంలో సందడి వాతారణం నెలకొంది.

## చందుర్తి మండలానికి గోదావరి జలాలను విడుదల చేయాలి



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలానికి గోదావరి జలాలను విడుదల చేయాని చందుర్తి మండలం రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. గోదావరి జలాలను విడుదల చేయాలని కోరుతూ చందుర్తి తహశీల్దార్ కార్యాలయంఒల ఆర్ఐ రవికి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని, రెండు రోజులు మాత్రమే నీటిని విడుదల చేసి, అధికార పార్టీ నాయకులు చేతులు దులుపుకున్నారని అన్నారు. వెంటనే రైతులకు సాగునీటిని విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, దుమ్ము అంజయ్య, చిలుక అంజిబాబు, లింగంపల్లి సత్యం, కమలాకర్ రావు, దప్పుల అశోక్, మ్యాకల పర్శ రాములు, పోతరాజు నగేష్, పెగ్గర్ల రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ రానున్న దేశ వ్యాప్త ఎన్నికల్లో మూడవ సారి మోడీ సర్కారుతో కమలం జెండాలతో విజయ దుంధుభి మోగించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్ర నేడు రామగుండం నియోజక వర్గానికి చేరుకోనుందని బిజెపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి తెలిపారు. ముఖ్య అతిథులుగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, ముథోల్ శాసన సభ్యులు రామారావుపటేల్ రానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, యాత్ర సహ ప్రముఖ్ రావుల రాంనాథ్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కార్యకర్తలకు బిజెపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం నిమ్మలవానిపల్లికి చెందిన నిమ్మల ప్రభాకర్ (37) అనే రైతు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. శుక్రవారం ఉదయం ఆరున్నర గంటలకు తన వ్యవసాయ పొలంలో ఒడ్డుకు గడ్డి కోస్తున్న సందర్భంలో విద్యుత స్థంబం సపోర్టు వైర్‌కు ఇన్సూలేటర్ బిగించడం వలన ఆ సపోర్ట్‌వైర్ ప్రభాకర్ మోకాళ్లకు తగలడంతో కరెంట్ షాక్ కొట్టడంతో మృతి చెందాడు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తన కొడుకు మృతి చెందాడని ప్రభాకర్ తండ్రి నిమ్మల లింగయ్య ముస్తాబాద్ ఎస్ఐ కే.శేఖర్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి తెలిపారు.

## పురుగుల మందు సేవించి ఆత్మహత్య

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామానికి చెందిన అల్మాస్పురం ఆశయ (52) అనే వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. గత ఏడు నెలల నుంచి క్యాన్సర్‌తో బాధ పడుతూ జీవితంపై విరక్తి చెందిన ఆశయ ఈ నెల 12న పురుగుల మందు సేవించాడు. దీంతో అప్పటి నుంచి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆశయ పరిస్థితి శుక్రవారం విషమించి మృతి చెందాడు. కూతురు కలకుంట్ల ప్రేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు ప్రవేశం కోసం మార్చి 11లోపు దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

2024-25 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటో తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కోసం షెడ్యూల్డ్ కులాల బాల, బాలికలు ఆసక్తి గల వారు తమ దరఖాస్తు మార్చి 11లోపు సమర్పించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు పుట్టిన తేదీ, ఆదాయం, కుల ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ పత్రాలను గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి దరఖాస్తుకు జతపర్చి దరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మార్చి 11 సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని, మార్చి 15న మధ్యాహ్నం 2గంటలకుకలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మాజీ సర్పంచ్‌లకు సన్మానం



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో మాజీ సర్పంచ్‌లను శుక్రవారం సనుగుల సింగల్ విండో చైర్మన్ జలగం కిషన్ రావు ఆధ్వర్యంలో సన్మానించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల మాజీ సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్‌లుగా పని చేసి, గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎంపిటిసి పెగ్గర్ల రమేష్, మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, నాయకులు దప్పుల అశోక్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో మేక మృతి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో కొత్తకుంట ప్రాంతంలో చిరుత పులి దాడిలో ఓ మేక మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఈగ రాజేశంకు చెందిన మేకను మేకల మంద నుంచి ఎత్తుకెళ్లి చంపినట్లు బాధితుడు తెలిపారు. మేక విలువ దాదాపు 15వేల పైగా ఉంటుందని అన్నారు. బాధితునికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరారు. సంఘటన స్థలాన్ని బీట్ ఆఫీసర్ రాజశేఖర్ సందర్శించి, నష్టం వివరాన్ని ఉన్నతాధికారులకు అందజేశారు. గత రెండు నెలల క్రితం కూడా చిరుత పులి ఈ ప్రాంతంలో సంచరించడంతో అటవీ శాఖ అధికారులు పులి సంచారాన్ని సిసి కెమరాల ద్వారా సేకరించారు. లింగంపేట అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

## నూతన ఎస్ఐకి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్‌ను చందుర్తి మండల నాయకులు శుక్రవారం సన్మానించారు. చందుర్తి మండల సింగల్ విండో చైర్మన్లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్‌తోపాటు మాజీ సర్పంచ్‌లు ఎస్ఐ శ్రీకాంత్‌ను వేములవాడ రాజరాజేశ్వర స్వామి కండువాతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దుమ్ము అంజయ్య, మ్యాకల పర్శ రాములు, చిలుక పెంటయ్య, రమేష్ రావు, దప్పుల అశోక్, కమలాకర్ రావు ఉన్నారు.

# సమ్మక్క సారలమ్మ దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.. మంత్రి పొన్నం

**వీణవంక, ప్రభాత వార్త:** ఈ ప్రాంత ప్రజలు సమ్మక్క సారలమ్మల దీవెనలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ లను మంత్రితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ లు కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు తెలంగాణను పరిపాలించిన ప్రభుత్వాన్ని అసహ్యించుకున్న ప్రజలు కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకుని వచ్చారని అన్నారు. కొంత మంది నియంతృత్వ పోకడలతో ప్రభుత్వాన్ని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, అలాంటి వారు తమ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ లను జాతర కమిటీ చైర్మన్, ధర్మకర్త పాడి ఉదయనందన్ రెడ్డి పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డితో పాటు వీణవంక, జమ్మికుంట మండల కాంగ్రెస్ నేతలు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం



పలికారు. ఆయన వెంట పిసిసి మెంబర్ కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డిలు పాల్గొన్నారు.

## టిబి రహిత గ్రామ పంచాయతీల తనిఖీ

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** టిబి రహిత గ్రామ పంచాయతీల అవార్డుల వంపిణీ కోసం సదరు గ్రామాలను తనిఖీ చేస్తున్నామని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ పిహెచ్‌సి కమాన్‌పూర్ పరిధిలోని సిద్ధిపల్లి గ్రామాన్ని సందర్శించి, టిబి రహిత గ్రామ పంచాయతీ సర్టిఫికేషన్‌కు కావాల్సిన మార్గ దర్శకాల ప్రకారం ఎంపిక కోసం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రభుత్వం వివిధ నిర్మూలన కార్యక్రమాలను చేపడుతూ ప్రోత్సాహకాలను అందిస్తుందని, ఇందులో భాగంగా టిబి నిర్మూలన కార్యక్రమాలను చేపట్టి, అమలు చేసిన గ్రామాలలో టిబి కేసులు నమోదు కానీ గ్రామాలను టిబి రహిత గ్రామ పంచాయతీలుగా గుర్తించడం



జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగును క్షేత్ర స్థాయిలో పరిశీలించిన రైతులతో సమావేశం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తుందని, రైతులు సంఘటితంగా ఉంటే మరిన్ని లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూలపల్లి మండల కేంద్రంలో ఉన్న కూరగాయల సాగును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగు చేస్తున్న మల్లేశం, తిరుపతి రెడ్డి అనే రైతుల పొలాలను పరిశీలించిన కలెక్టర్ కూరగాయల సాగులో వస్తున్న లాభం, పెట్టుబడి, పండిస్తున్న పంట, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగు అధికంగా జరుగుతుందని, రైతులు మంచి లాభాలు పొందుతున్నారని, ఇది చాలా ప్రశంసనీయమని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ




అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష, వ్యవసాయ విస్తరణ అధికారులు కిరణ్మయి, శ్రీవాణి, రైతులు పాల్గొన్నారు.

# పూర్తిగా బలహీనపడిన బీఆర్ఎస్

**- స్వల్ప వ్యవధిలో కాంగ్రెస్‌పై ప్రజావ్యతిరేకత నెలకొంది**
**- బీజేపీ గెలిచే స్థానాల్లో కరీంనగర్ టాప్**
**- చింతకుంట, రేకుర్తిలో సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న బండి సంజయ్**
**- నిలువెత్తు బంగారాన్ని సమర్పణ**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా బలహీనపడిందని, స్వల్ప వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపైనా ప్రజా వ్యతిరేకత వచ్చిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. శుక్రవారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం సమీపంలో రూ.10లక్షల నిధుల వ్యయంతో బండి సంజయ్ కుమార్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కార్యాలయానికి వెళ్లిన బండి సంజయ్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ సర్వే నివేదికలు చూసినా బీజేపీ ముందంజలో ఉందన్నారు. బీజేపీ గెలిచే స్థానాల్లో నెంబర్ వన్ ప్లేస్‌లో కరీంనగర్ ఉందన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలంతా గ్రామగ్రామానికి వెళ్లి కేంద్ర పథకాలపై ప్రచారం చేయడంతో



పాటు మోదీ సాధించిన విజయాలను గుర్తు చేస్తూ అత్యధిక మెజారిటీతో బీజేపీ గెలిచేలా చేయాలని కోరారు. అనంతరం చింతకుంటకు బండి సంజయ్ వెళ్లి, పార్టీ నాయకులతో కలిసి సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారుల ఆశీస్సులందుకున్నారు. అనంతరం రేకుర్తి వెళ్లి సమ్మక్క సారలమ్మకు నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించారు.

## కమలాపూర్ మినీ మేడారం జాతరలో భక్తుల సందడి

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలంలోని మినీ మేడారం జాతరలు భక్తజనంతో కిటకిటలాడాయి. కమలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర జనసందోహంగా మారాయి. శుక్రవారం భక్తులు భారీగా తరలివచ్చారు. కమలాపూర్ సమ్మక్క సారలమ్మలు పూజారులు ప్రత్యేక పూజలు చేసి సమ్మక్క తల్లిని డప్పుచప్పుళ్ళు, శివసత్తుల పూనకాల మధ్య గద్దెపై ప్రతిష్టించారు. సమ్మక్క సారలమ్మ గద్దెలపై కొలువు తీరడంతో మహా జాతర ఘట్టం ప్రారంభమైంది. అనంతరం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించారు. మాదన్నపేట, కన్నూరు, మర్రిపల్లి గూడెం గ్రామాలలో సమ్మక్క సారలమ్మ లు గద్దెలను కొలువు తీరడంతో భక్తులు అధిక సంఖ్యలో వన దేవలను దర్శించుకున్నారు. మొక్కులు అప్పజెప్పారు. ఆయా గ్రామాలలో జాతర ఏర్పాట్లను కమిటి చైర్మన్లు, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. అన్ని ఏర్పాట్ల మధ్య మండలంలోని ఆయా గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతరలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు వారి యొక్క మొక్కు లు సమర్పించుకున్నారు.



## ప్రజలంతా సుఖ సంతోషాలతో
# ఆయురారోగ్యాలతో ఉండాలి

**- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ దంపతులు అంతర్గాం మండలం గోలివాడ, గోదావరిఖనిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లుల చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం జాతర నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత దేవాదాయ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు శుభవార్త !

**వార్త కథనాలకు ప్రభుత్వ స్పందన**

**- ఎట్టకేలకు కొలిక్కివచ్చిన నర్సింగ్ విద్యార్థుల సీట్ల భర్తీ**
**- భర్తీల నిబంధనలను సడలించిన రాష్ట్ర ప్రభుత్వం**
**- ఊపిరి పీల్చుకున్న 2వేల మంది నర్సింగ్ విద్యార్థులు**
**- గ్రామీణ, ప్రాంతీయ, పేద విద్యార్థులకు ప్రభుత్వ సహకారం**
**- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి విద్యార్థుల ధన్యవాదాల వెల్లువ**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నూతన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చెవులు మారుమోగేలా తీపి కబురు చెప్పింది. విద్యార్థుల మొర విన్న ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. వివరాలలోకి వెళితే .. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 102 నర్సింగ్ కళాశాలలో 6500 మంది విద్యార్థులు కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్



GOVERNMENT OF TELANGANA
HEALTH MEDICAL & FAMILY WELFARE DEPARTMENT

3. Therefore she is requested to take necessary action accordingly.

Dr CHRISTINA Z.CHONGTHU
SECRETARY TO GOVERNMENT

To
Registrar, KNRUHS, Warangal
Copy to
PS to Hon'ble Minister (HM&FW)
PS to Secretary (HM&FW)

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

పరిధిలో నర్సింగ్ విద్యను అభ్యసిస్తుతున్నారు. ఈ సంవత్సరం కెఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ నిబంధనలు మార్చుట వలన 2వేలు సీట్లు భర్తీ కాలేదు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూఢిల్లీ 06 నవంబర్ 2023న బీఎస్సీ నర్సింగ్ ప్రవేశ నిబంధనలు సడలించి విద్యార్థుల సంక్షేమం కొరకు ఎంసెట్/ నీట్ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. దీని ద్వారా భర్తీ కానీ సీట్లను నింపమని ఆదేశాలు జారీ చేశారు. కానీ కెఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వరంగల్ పై మార్గదర్శకాలను పాటించలేదు. కన్వీనర్ క్యాటగిరీ వారికి ఎంసెట్ అర్హతను, మేనేజ్మెంట్ క్యాటగిరీ వారికి నీట్ అర్హత ఉన్నవారికే ప్రవేశం కల్పిస్తూ ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఆదేశాలను మార్చారు. తెలంగాణలో ఎక్కువ మంది విద్యార్థులు నర్సింగ్ కోర్స్‌లో చేరేవారే. వీరు గ్రామీణ ప్రాంతం, బలహీన వర్గాలకు చెందినవారు. నీట్ అర్హత కలిగిన విద్యార్థులు అందుబాటులో లేనందున సీట్లు భర్తీ కాలేదు. తెలంగాణ విద్యార్థులు ఆరోగ్య శాఖ మంత్రిని జ్యోక్యం చేసుకొని న్యాయం చేయాలని అభ్యర్థించగా వారు నేడు పై ఆదేశాలను సడలిస్తూ భర్తీ కానీ బీఎస్సీ నర్సింగ్ సీట్లను కన్వీనర్ క్యాటగిరీ/మేనేజ్మెంట్ క్యాటగిరీ సీట్ల ప్రవేశంకు ఒకే రకమైన విధానమును కల్పిస్తూ, ఎంసెట్/నీట్ పరీక్షను రాసిన వారికి, అదేవిధంగా పూర్వపు విధానం ప్రకారం ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా ప్రవేశ అర్హత కల్పిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. రిజిస్ట్రార్ కెఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈ నిబంధనల ప్రకారం బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలు చేయాలని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజా నర్సింహా చొరవతో పేద విద్యార్థుల మీద దయ హృదయం వలన ఈ ఆదేశాలను ప్రభుత్వం జారీ చేయడం హర్షించదగ్గ అంశం. ఈ చర్య వలన రాష్ట్రంలోని పేద, గ్రామీణ, బలహీన వర్గ ప్రాంతీయ దాదాపు 2వేల మంది విద్యార్థులకు న్యాయం జరిగిందని, ఒక విద్య సంవత్సరం కోల్పోకుండా కాపాడిందని తెలియజేస్తూ ఆరోగ్యశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# పాఠశాల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత,కోడిగుడ్డు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని,మెనూ ప్రకారం తప్పనిసరిగా ప్రతి విద్యార్థికి కోడిగుడ్డు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసిన కలెక్టర్,ముందస్తు సమాచారం లేకుండా ఉపాధ్యాయులు సెలవులు తీసుకోవద్దని,పాఠశాల విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో విద్యాభోజన,విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత,తదితర అంశాలను పర్యవేక్షించాలని కలెక్టర్ తహసీల్దార్ బషీరుద్దీన్‌కు ఆదేశించారు.అనంతరం పదవతరగతి చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని,అనవసర ఒత్తిడికి గురి కావద్దని,ఉపాధ్యాయులు అందించిన ముఖ్య పాఠ్యాంశాలను రెండు మూడుసార్లు చదివి పునరావృతం చేసుకుని పరీక్షకు హాజరుకావాలని



కలెక్టర్ సూచించారు. పరీక్షలు విషయంలో ఏ సబ్జెక్టులోనైనా భయం కలిగితే,సదరు విద్యార్థికి ఆ సబ్జెక్టు పై మరింత పట్టు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధతో ఉపాధ్యాయులు శిక్షణ అందిస్తారని,విద్యార్థులు తమకు ఉన్న ప్రతి సందేహాన్ని నిర్భయంతరంగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని,జిల్లాలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పదవతరగతి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీరుద్దీన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,శ్రీ సమ్మక్క సరలమ్మ అమ్మవార్లను దర్శించుకొని ఆ వన దేవతలకు మొక్కులుగా చెల్లించికోని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని,రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ అమ్మవార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పసునూటి శ్రీనివాస్,లచ్చయ్య,ధర్మయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మ రాజేశం,కృష్ణారెడ్డి,ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,బండి స్వామి,కొమ్మ పోచాలు,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాల ప్రజలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** వనదేవతలైన సమ్మక్క సారలమ్మ లను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం దర్శించుకున్నారు. మండలంలోని పెగడపల్లి పెద్దరా పెద్దరాతుపల్లి గ్రామాలలో గ్రామాలలో జరుగుతున్న జాతరలో పాల్గొని ఆ తల్లుల దీవెనలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ దీవెనలు మండల ప్రజలపై ఉంచి పిల్లాపాపలు ప్రజలు సుభిక్షంగా పాడిపంటలు పశువులు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ప్రజలు



తమ గెలుపుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మెజారిటీతో నన్ను గెలిపించినందుకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా జనవేన సదయ్య,మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్యగౌడ్,మాజీ సర్పంచ్ మాదాసు సతీష్,మాజీ ఎంపిటిసి మొగిలి, సదానందం, మొగిలి, సదానందం, పందిళ్ల ఎంపిటిసి రావి సదానందం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేతి ధర్మయ్య, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి,గంగారం మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణరెడ్డి,ఆరెల్లి రమేష్,సుమకం మల్లారెడ్డి,జాతరల నిర్వాహకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వడ్లూరి చంద్రమౌళి కుమారుని పై చదువుల కొరకు ఆర్థిక ఇబ్బందులు వలన హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బందుల్లో ఉన్న తరుణంలో ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,అమరగాని సాయిగౌడ్,ఎస్సీ కాలనీ కుల పెద్దమనుషులు నెరువట్ల తేజ రాజు,బెజ్జంకి సంతోష్,నెరువట్ల కిట్టయ్య, మొదుంపల్లి బుచ్చయ్య,మొదుంపల్లి గంగయ్య,కుల పెద్ద మనుషులు వేణుగోపాల్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న భక్తులు


**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు,లాలపల్లి శివారులోని పెండ్లిపూరుగుట్ట వద్ద కొలువుదీరిన సమ్మక్క సారలమ్మలను శుక్రవారం భక్తులు పెద్ద ఎత్తున సందర్శించి మొక్కుల్ని చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే వనదేవతలైన సమ్మక్క సారలమ్మలకు కొంగుబంగారమైన బంగారం పసుపు కుంకుమలను సమర్పించి తమ పాడి పంటలు పిల్లాపాలను చల్లంగా చూడాలి తల్లి అని మొక్కుకున్నారు.కమిటీ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య,ఎలిగేడు మాజీ సర్పంచి సింధుజ,మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,ఎలిగేడు సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్‌రెడ్డిలు కుటుంబ



సమేతంగా సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కుల్ని చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఎలిగేడు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు.

## కాల్వశ్రీరాంపూర్‌లో ఎమ్మెల్యే ఎత్తు బంగారం ఇస్తున్న పులి ఇంద్రకరణ్‌రెడ్డి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్‌రెడ్డి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఎత్తు బంగారము బెల్లం సమ్మక్క తల్లికి ఇవ్వడం జరిగింది.చింతకుంట విజయరమణారావు ఎమ్మెల్యేగా గెలిస్తే ఆయన ఎత్తు సమ్మక్క తల్లికి బెల్లం ఇస్తానని మొక్కుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును పులి మౌనిక రెడ్డి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులు ఎమ్మెల్యేను బెల్లంతో తులాభారం వేశారు. 97 కిలోలు ఉన్న విజయరమణారావు ఎత్తు బెల్లమును తులాభారం వేసి సమ్మక్క తల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మున్వీర్,ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, కాంగ్రెస్ నాయకులు తులా మనోహర్‌రావు,చేతి ధర్మయ్య,కాల్వ సత్యనారాయణరెడ్డి,అల్లం దేవేందర్,బంగారు రమేష్, కాల్వ వేమారెడ్డి,కారు పాకల రమేష్,మేడి అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



# కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం

**- జిల్లా కలెక్టర్ ముజ్మిల్‌ఖాన్**

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున కూరగాయల సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ కూరగాయల సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తుందని,రైతులు సంఘటితంగా ఉంటే మరిన్ని లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. కూరగాయల సాగు చేస్తున్న మెండె మల్లేశం,లోక తిరుపతిరెడ్డి,అనే రైతుల పొలాలను పరిశీలించిన కలెక్టర్ కూరగాయల సాగులో వస్తున్న లాభం,పెట్టుబడి,పండిస్తున్న పంట పంట ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. మల్లేశం అనే రైతు తన పది ఎకరాలలో డ్రిప్ ఏర్పాటు చేసుకున్నానని, టమాట,దొండ, క్యాబేజీ,బీరకాయ,సొరకాయ,క్యాలీఫ్లవర్ మొదలగు కూరగాయలను పండించడం వల్ల మంచి లాభాలు వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జూలపల్లి మండల కేంద్రంలో కూరగాయల సాగు అధికంగా జరుగుతుందని,రైతులు మంచి లాభాలు పొందుతున్నారని,ఇది చాలా ప్రశంసనీయ మని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని,రైతులకు అవసరమైన సలహాలు,సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.రైతులు పండించిన పంటను సకాలంలో మార్కెట్లో విక్రయించ గలిగితే రైతులతో పాటు,వినియోగదారుడికి లాభం చేకూరుతుందని అన్నారు. కూరగాయలు సాగు చేసే రైతులు అందరూ కలిసి ఎఫ్‌పిఓ ఏర్పాటు చేసుకోవాలని,సదరు ఎఫ్‌పిఓ ద్వారా గోడౌన్,కోల్డ్ స్టోరేజ్‌లను నాబార్డ్ వారి సహకారంతో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని దీనివల్ల కూరగాయలకు మంచి ధర లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్‌రెడ్డి,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష,వ్యవసాయ విస్తరణ అధికారులు కిరణ్మయి,శ్రీవాని,కొండ హరీష్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

